ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఫిబ్రవరి 18, 2026 | సంపుటి - 22 | సంచిక 143 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

- పది మున్సిపాలిటీల్లో హస్తం హవా
- అన్నింటా కాంగ్రెస్ చైర్మన్ల ఎన్నిక



**వరంగల్,ఫిబ్రవరి17(నినాదం):** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఆ జాబితాలోని 10 మున్సిపాలిటీలలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. ఇక హంగ్ ఏర్పడిన తొర్రూర్, జనగామ మున్సిపాలిటీలు లక్కీ డ్రా ద్వారా చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.

వివరాలు 2



## ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు

- బంగ్లా సార్వభౌమాధికారంలో వేలుపెట్టనీయం
- భారత్ లక్ష్యంగా విమర్శలు చేసిన యూనస్

**ఢాకా, నినాదం:** బంగ్లాదేశ్‌లో రాడికల్ శక్తులకు సహాయం చేయడం, మైనారిటీ హిందువులను రక్షించడంలో విఫలమయ్యారని విమర్శలు ఎదుర్కొంటున్న బంగ్లా తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దిగిపోతూ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.

2




## హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి

- ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం

**న్యూఢిల్లీ, నినాదం:** హర్యానాలోని కురుక్షేత్రలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగోత్ శివ (19) నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువేవాడు.




2

## ఎలాంటి వీసాలనైనా రద్దు చేస్తాం

- అమెరికా భద్రతకు భంగం కలిగిస్తే ఊరుకోం
- రూల్స్ అతిక్రమిస్తే సహించేది లేదు
- విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో

**వాషింగ్టన్, (నినాదం):** అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో విదేశీయులకు మరో వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ భద్రతకు వ్యతిరేకంగా వ్యవహరించే విదేశీయుల వీసాలను రద్దు చేసి వారిని వెనక్కు పంపించేస్తామని స్పష్టం చేశారు.



2

## మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్, నినాదం:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆరఎస్ నాయకులు ఆరఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు.

## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

### నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం

### జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు



- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్
- లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం
- ఇప్పటికే హైదరాబాద్‌లో ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు
- బయో ఏషియా సదస్సులో విదేశీ ప్రతినిధులతో సిఎం చర్చలు

*హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు.ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు.*

*కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్ 'బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని సీఎం తెలిపారు.*

**హైదరాబాద్,ఫిబ్రవరి17(నినాదం):** హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు.ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది ధృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయో ఏషియా తన పేరును దాటి, బయో 'వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయో సైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు.

2లో..



## లైఫ్ సైన్సెస్ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు

- ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా హైదరాబాద్
- ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తెలంగాణ
- 'బయో ఏషియా 2026' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి17(నినాదం):** ఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్ ను 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర' గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... కొత్తగా 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో రాష్ట్రాన్ని ఒకటిగా నిలిపేందుకే 'తెలంగాణ నెక్స్ట్ ` జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026 ` 2030)' రూపొందించామని మంగళవారం హెచఐసీ లో నిర్వహించిన 'బయో ఏషియా 2026' సదస్సు ఆయన వివరించారు.

తరువాయి 2లో..

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

### కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు

### కేబినెట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి17(నినాదం):** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది.

2

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి

2

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు



- మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక
- ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖరులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

2



## ముమ్మాటికీ కెసిఆర్ తెలంగాణ జాతిపిత

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు
- 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని

**హైదరాబాద్,ఫిబ్రవరి17(నినాదం):** బిఆరఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు.

తరువాయి 2లో..

## రోడ్డు కోసం రోడ్డెక్కిన జనం

- ఆందోళనకు అఖిలపక్షం మద్దతు
- చర్ల భద్రాచలం రోడ్డు బాగుచేయాలని డిమాండ్

**భద్రాచలం ఏజెన్సీ ప్రతినిధి, (నినాదం):**



వివరాలు 2

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా

కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు



## గంజాయి అదుపునకు కఠిన చర్యలు

- ప్రస్తుతం అదుపులోనే ఉందన్న హోంమత్రి
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో వెల్లడించిన మంత్రి అనిత

**అమరావతి,ఫిబ్రవరి17(నినాదం):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజుల విరామం అనంతరం మంగళవారం నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. శాసనసభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ క్రుష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు.

వివరాలు 5



## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుకు పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

**హైదరాబాద్, (నినాదం):** టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం.



వివరాలు 2

## నేడు హైదరాబాద్‌కు 3వ దమ్మ యాత్ర

స్వాగతం పలకనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

లోక కల్యాణం, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ థాయిలాండ్, భారతదేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు చేపట్టిన చారిత్రాత్మక '3వ దమ్మ పాదయాత్ర' బుధవారం హైదరాబాద్ కు చేరుకోనుంది.



# వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

**వరంగల్,ఫిబ్రవరి17(నినాదం):**

తొర్రూరు, జనగామలో సోమవారం పరస్పర విమర్శలు, ఆరోపణల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అయితే అనూహ్యంగా ఇక్కడ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళ వారం తిరిగి ఎన్నికల నిర్వహించారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా బాలామణి (కాంగ్రెస్), వైస్ చైర్మన్: పర్వతాలు (బీఆరఎస్) ఎన్నికయ్యారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రవణ్ (కాంగ్రెస్)వైస్ చైర్ పర్సన్: రజిని ఎన్నికయ్యారు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్: కుండేటి రాజకుమారి, వైస్ చైర్మన్: లావణ్య ఎన్ని కయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్: బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్: శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇదిలావుంటే తొర్రూరు మున్సిపాలిటీ పీఠం బీఆరఎస్‌కు దక్కకుండా ఉండాలని కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే, బీఆరఎస్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మహబూబా బాద్ జిల్లా తొర్రూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించు కునేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నిందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వెళ్లకుండా ఇంచార్జిలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూరు వెళ్లకుండా మహబూబాబాదులోనే సత్యవతి రాథోడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఇక మధుసూదనచారిని హన్మకొండ శాంతినికేతన్ అపార్ట్‌మెంట్‌లో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. నిన్న ఉద యం 10 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొమ్మిది మంది బీఆరఎస్ కౌన్సిలర్లతో కలిసి తొర్రూరుకు చేరుకున్నారు. అయితే, అన్నారం రోడ్డు వద్ద ఆయనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, బీఆరఎస్ కార్యకర్తలు అభ్యంతరం తెలుపడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. మరోవైపు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఆమె అత్త ఝాన్సీరెడ్డి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా బీఆరఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. మాజీ మంత్రి దయాకర్‌రావును అడ్డుకోవడమేంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకునే క్రమంలో బీఆరఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఒకే ఓటును రెండుచోట్ల వినియోగించొద్దని అంటూ ఖమ్మం 'వరంగల్ జాతీయ రహదారిపై కారుకు అడ్డంగా బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తొర్రూరు డీఎస్పీ క□ష్ణకిశోర్ లాఠీచార్జ్ చేసి కార్యకర్తలను చెదరగొట్టి, ఎంపీని అనుమతించారు. ఈ క్రమంలో దయాకర్‌రావు పీఏ భాసర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డారు.

# ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు

2024లో హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చిన తర్వాత యూనస్ అధికారం చేపట్టి బంగ్లాలో భారత వ్యతిరేకతను పెంచి పోషించాడు. తాజాగా ఆయన చేసిన ప్రసంగంలో భారత్‌పై తన వ్యతిరేకతను వెల్లడించారు. విదేశాంగ విధానంలో బంగ్లాదేశ్ సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందిందని, ఇకపై ఇతర దేశాల ఆదేశాలపై పనిచేయదని చెప్పారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. భూటాన్, నేపాల్, 'సెవెన్ సిస్టర్స్'తో బంగ్లాదేశ్ అపారమైన ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు. భారతదేశంలోని అంతర్భాగమైన 7 ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశించి యూనస్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో చైనా, జపాన్, యూఎస్‌ఏ, యూరప్‌తో బంగ్లా సంబంధాలను పెంచానని, భారతదేశ వ్యూహాత్మక 'సిలిగురి కారిడార'కు సమీపంలోని తీస్తా నదిపై చైనా సహాయంతో ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పారు. ఇదే కాకుండా బంగ్లాదేశ్ సైన్యాన్ని విదేశాల దురాక్రమణను ఎదుర్కోవడానికి బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇది భారత్‌ను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యగా పరిగణిస్తున్నారు. తాజాగా జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) సంచలన విజయం సాధించింది. ఆ పార్టీ అధ్యక్షుడు తారిఖ్ రెహ్మాన్, బంగ్లాదేశ్ ప్రధానిగా 17న ప్రమాణస్వీకారం చేశారు. అయితే, దిగిపోతూ కూడా యూనస్ తన భారత వ్యతిరేకతను దాచుకోలేదు. పరోక్షంగా భారత్‌తో బంగ్లా సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు.

# హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి

సోమవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లిన శివ.. భోజనానికి రాకపోవడంతో తోటి విద్యార్థులు గదికి వెళ్లి చూశారు. ఈ క్రమంలో, శివ.. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తోంది. విద్యార్థి మృతదేహాన్ని నిట్ సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే, శివ మృతిపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిట్ కురుక్షేత్ర క్యాంపస్ ముందు కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. కనీసం ఆస్పత్రి లోపలికి కూడా సిబ్బంది అనుమతించని పరిస్థితి. తమ కుమారుడి మృతిపట్ల కాలేజీ యాజమాన్యం సరిగా స్పందించకపోవడంపై శివ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# ఎలాంటి వీసాలనైనా రద్దు చేస్తాం

అమెరికా ఈసా హక్కు కాదని గుర్తుంచుకోవాలన్నారు. అమెరికాకు వచ్చిన విదేశీ టూరిస్టులు, జర్నలిస్టులు, విద్యార్థులు అందరికీ ఈ హెచ్చరిక వర్తిస్తుందని అన్నారు. అమెరికా జారీ చేసే వీసాకు పలు పరిమితులు ఉంటాయని మంత్రి మార్కో రూబియో చెప్పారు. విదేశీ పర్యాటకులు వీటికి లోబడే ఉండాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు చెప్పినా జనాలకు ఎందుకు బోధపడటం లేదో తనకు అర్థం కావటం లేదని కామెంట్ చేశారు. అమెరికా వీసాను తమ హక్కుగా విదేశీయులు భావించొద్దని అన్నారు. అది కేవలం ఒక అనుమతి మాత్రమేనని చెప్పారు. వీసాలు పొందిన వారికి ప్రత్యేక చట్టపరమైన హక్కులు ఏవీ ఉండవని చెప్పారు. వీసా కచ్చితంగా ఇవ్వాలన్న రాజ్యాంగ నిబంధన ఏదీ లేదని అన్నారు. 'టూరిస్టుగా, స్టూడెంట్‌గా, జర్నలిస్టుగా ఈ దేశంలోకి వచ్చిన వారు అమెరికా జాతీయ భద్రతకు విఘాతం కలిగించే పనులు చేశారంటే వీసాలను తీసేసుకుంటాం' అని హెచ్చరించారు. వలసల నిరోధానికి అమెరికా ఇప్పటికే పలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. గత నెలలో ఏకంగా 75 దేశాల వారికి ఇమిగ్రెంట్ వీసాల జారీని నిలిపివేసింది. ఈ దేశాల వారు అమెరికా ప్రభుత్వ ఖజానాకు భారంగా మారుతున్నారని తెలిపింది.

# మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

**హైదరాబాద్, నినాదం:**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆరఎస్ నాయకులు ఆరఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ చైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టానుసారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థలాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ముమ్మాటికీ కెసిఆర్ తెలంగాణ జాతిపిత

అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట□న్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్



**మొదటిపేజీ తరువాయి**

సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారత దేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములు కండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

**లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం**

హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక ద□ష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జిసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ఎఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రైడెన్స్ ఐఎన్సీ, ఏఐ ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారత దేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆరఎక్స్ ప్రొపె□లెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివ□ద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస□తం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

**19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం**

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశం చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

**రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు**

రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో 5 లక్షల మందికి ఉద్యోగాలు

ఇప్పటి వరకు లైఫ్ సైన్సెస్ రంగంలో సప్లై కోసం మాత్రమే మన వైపు చూసిన ప్రపంచం ఇప్పుడు ప్రస్తుతం ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాల కోసం చూస్తోందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చు కునేలా తెలంగాణను అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఎంఆరఎనఏ(పఖీఔం), జీన్ ఎడిటింగ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ వంటి అత్యాధునిక రంగాల్లో 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా ఇక్కడి యువతను తయారు చేస్తున్నామన్నారు. గ్లోబల్ హబ్‌ల సరసన నిలిచిన ఏకైక భారతీయ నగరం హైదరాబాద్ అని అన్నారు. అందుకే... కేవలం ఉత్పత్తి చేయడమే కాకుండా, నేటి అవసరాలకు అనుగుణంగా కొత్త ఔషధాలను కనుగొనే కేంద్రంగానూ హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అలాగే... గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గానూ మార్చేందుకు ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, ఆటోమేషన్ ఇన్ బయోలాజిక్స్ మాన్యుఫాక్చరింగ్, డేటా ఆధారిత ప్రెసిషన్ మెడిసిన్ , కంప్యూషనల్ బయాలజీ, బయో మాన్యుఫాక్చరింగ్ 4.నీ తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

# పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

**న్యూఢిల్లీ, (నినాదం):**

నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

# రోడ్డు కోసం రోడ్డెక్కిన జనం

**ఆందోళనకు అఖిలపక్షం మద్దతు**

**చర్ల - భద్రాచలం రోడ్డు బాగుచేయాలని డిమాండ్**

**భద్రాచలం ఏజెన్సీ ప్రతినిధి, (నినాదం):**

ఇసుక ర్యాంపుల లారీల మూలంగా పెద్ద పెద్ద గుంతలు పడి అధ్వానంగా తయారైన చర్ల – భద్రాచలం ప్రధాన రహదారిని తక్షణమే బాగుచేయాలని, అతి వేగంతో ప్రాణాలు తీస్తున్న ఇసుక లారీల వేగాన్ని అధికారులు కంట్రోల్ చేయాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండల ప్రజలు ములకపాడు వద్ద ఆందోళన చేశారు. ఎండలో సైతం మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రహదారిపై బైఠాయించి ప్రభుత్వ యంత్రాంగానికి తమ నిరసన తెలిపారు. సుమారు 3 గంటలపాటు జరిగిన ఆందోళన వలన ఇరువైపుల రాకపోకలు సాగించే వాహనాలు నిలిచిపోయినవి. అయితే రహదారి సమస్యని బట్టి పలువురు ప్రయాణీకులు సైతం ఆందోళనలో పాల్గొనడం గమనార్హం. చర్ల – భద్రాచలం రోడ్డు బాగుచేయండని ఎన్నిసార్లు చర్ల, దుమ్ముగూడెం మండలాల ప్రజలు మొరబెట్టినా పట్టించుకునే ప్రజా ప్రతినిధిగానీ, ప్రజల మొర ఆలకించే ప్రభుత్వ అధికారిగానీ కానరాకపోవడంతో ఆగ్రహించిన ప్రజలు స్వచ్ఛందంగా రహదారిపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ప్రజాప్రభుత్వం ఏజెన్సీ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వివక్షత చూపుతోందని ఆందోళనకారులు విమర్శించారు. లారీల వలన దుమ్ము ధూళి లేచి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, లారీల ప్రమాదాల వలన ప్రజల ప్రాణాలు పోతున్నాయని, గుంతల రహదారిపై ప్రయాణం నరకంగా మారి తీవ్ర జాప్యం అవుతున్నా పట్టించుకునేవారు కరువైనారని జనం మండిపడ్డారు. ఈ ప్రజాందోళనకు అఖిలపక్షం మద్దతు తెలపక తప్పలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం రహదారి నిర్మాణం చేపట్టకపోతే ప్రజాందోళన ఉధృతం చేస్తామని ఆందోళనకారులు హెచ్చరించారు.



**రహదారి నిర్మాణం కోసం టెంటు వేసి రోడ్డుపై బైఠాయించిన దుమ్ముగూడెం మండల యువత అఖిలపక్ష నాయకులు**

# నేడు హైదరాబాద్‌కు 3వ దమ్మ యాత్ర

**హైదరాబాద్,ఫిబ్రవరి17(నినాదం):**

లోక కల్యాణం, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ థాయిలాండ్, భారతదేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు చేపట్టిన చారిత్రాత్మక '3వ దమ్మ పాదయాత్ర' బుధవారం (ఫిబ్రవరి 18న) మధ్యాహ్నం 1:00 గంటలకు నగరంలోని ఐమ్యాక్స్ పక్కన గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోనుంది. ఈ పవిత్ర దమ్మ యాత్రకు పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి క□ష్ణారావు బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు స్వాగతం పలకనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖులు పాల్గొంటారు. సబితమ బుద్ధుడు బోధించిన శాంతి, కరుణ సందేశాలను చాటిచెప్పే లక్ష్యంతో సాగుతున్న ఈ పాదయాత్ర కర్ణాటకలోని సిద్ధార్థ బుద్ధ విహార్ నుంచి ప్రారంభమైంది. సుమారు 400 కిలోమీటర్లకు పైగా కాలినడకన సాగే ఈ యాత్ర మార్చి 1న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం చేరుకోనుంది. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం, భిక్షువులు హుస్సేన్ సాగర్ లోని చారిత్రాత్మక బుద్ధ విగ్రహాన్ని దర్శించుకుంటారు. థాయ్‌లాండ్‌కు చెందిన ప్రా సోంగ్‌శాక్ కోవిడో నేత□త్వంలో, గగన్ మాలిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 18 సాయంత్రం పాదయాత్ర మహబోధి బుద్ధ విహార్‌కు చేరుకోనుంది, భిక్షువులు ఫిబ్రవరి 19 వరకు అక్కడే విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం ఉప్పల్, ఇబ్రహీంపట్నం, కొండమల్లేపల్లి మీదుగా ప్రయాణించి మార్చి 1న బుద్ధవనం వద్దకు యాత్ర చేరుకోనుంది.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి17(నినాదం):**

హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల ద□ష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్ధిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్తుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక ద□ష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివ□ద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎనఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్ధిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్ధిదారులను గుర్తించి ఆ లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్ధిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సవి□పంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, □డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ వి□-టర్లను లబ్ధిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, ` ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, ` ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్**

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 17( నినాదం)**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జోగులాంబ గద్వాలజిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ విద్య, పాఠశాల విద్య,రెవెన్యూ,పోలీసు, రవాణా,వైద్య ఆరోగ్యం,విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చ్ 16 వరకు జరిగే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 14 పరీక్షా కేంద్రాల్లో 8,471 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 4,366 సెకండ్ ఇయర్ 4,105 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు,డిపార్ట్మెంట్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూము ను పోలీస్ స్టేషన్ లోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రశ్నాపత్రాల రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడంతో



పాటు పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగు దొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,అడిషనల్ ఎస్పీ శంకర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు,ఆర్టీసీ అధికారి సునీత,విద్యా శాఖ సహాయ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్**

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 17( నినాదం)**

ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎలాంటి తప్పిదాలు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలన్నారు. బిఎల్ఓ లు మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈఆర్ఓలు



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, వేగంగా పూర్తయ్యేలా సహకరించాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకు 56.24 శాతం మ్యాపింగ్ పూర్తయిందని, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 5 లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బిఎల్ వో లు అంకితభావంతో పనిచేసేలా సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయలన్నారు. మల్దకల్, కేటీ దొడ్డి మండలాల్లో మ్యాపింగ్ శాతం తక్కువగా ఉందని, అక్కడ ఏమైనా సమస్యలుంటే పరిష్కరించి ముందుకెళ్లాలన్నారు. విధుల్లో అలసత్వం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, తహసిల్దార్ లు హరికృష్ణ, ఝాన్సీ ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్‌కు మధిర కోల్డ్ స్టోరేజీ అసోసియేషన్ సన్మానం

**మధిర, ఫిబ్రవరి 17 (నినాదం):**

మధిర కోల్డ్ స్టోరేజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోల్డ్ స్టోరేజీ అసోసియేషన్ నాయకులు మందలపు రామకృష్ణ, కళ్యాణపు పుల్లారావు, నంబూరు శ్రీహరి, ఎస్ నాగేశ్వరరావు, హనుమాన్ కోల్డ్ స్టోరేజీ అనిల్, ఈదర సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## మెకానిక్ లను కండక్టర్, డ్రైవర్‌గా పంపే ప్రతిపాదన విరమించుకోవాలి

**ఫిబ్రవరి 17న డిమాండ్స్ డే పాటిస్తున్న మధిర డిపో కార్మికులు**

**టిఎస్ఆర్‌టి సి ఎస్ డబ్ల్యూ ఎఫ్ పిలుపు**

**మధిర, ఫిబ్రవరి 17 (నినాదం):**

టీ జి ఎస్ ఆర్ టి సి లో విద్యుత్ బస్సుల ప్రవేశం ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రతకు ఆటంకంగా మారుతుంది. హైదరాబాద్ రీజియన్లో విద్యుత్ బస్సులు రావడం వలన 65 మంది మెకానిక్ స్టాఫ్ అదనంగా ఉన్నారని వారు కండక్టర్, డ్రైవర్ గా వెళ్లాలని యాజమాన్యం నోటిఫికేషన్ ఇచ్చారు. త్వరలో ఈ ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా వస్తుంది మెకానికులను రీ కేటగిరీ చేసే చర్యలను మానుకోవాలని, విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆధ్వర్యంలో మధుర డిపో కార్మికులు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నారు.



## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**రేణుక అక్షరం మహిళా మండలి**

**మణుగూరు ఫిబ్రవరి 17 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో రేణుక అక్షరం మహిళా మండలి కార్యాలయంలో ఈనెల 25 నుంచి మార్చి 5 వరకు రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఉచిత శిక్షణ ఇవ్వబడుతున్నట్లు మహిళా మండలి అధ్యక్షురాలు పూ నెం సరోజ పేర్కొన్నారు. మంగళవారం అక్షర మహిళ మండలి కార్యాలయంలో జరిగిన విలేకరులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ..... జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో వారి మాతృమూర్తి క్రీస్తుశేషులు గురజాల లక్ష్మి జ్ఞాపకార్థంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నిష్టాత్రాలైన శిక్షకురాలితో మార్చి 8 నా ప్రారంభమై శిక్షణ కేంద్రానికి ఆసక్తి కలిగిన మహిళలు శ్రేయోభిలాషులు ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజులతో సహా ఫిబ్రవరి 25 నుంచి మార్చి 5వ తేదీల్లోగా స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిరుపేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి నేటి సమాజంలో ముందుకు సాగాలని ఆకాంక్షతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న నిరుపేద మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. శిక్షణ కాలం మూడు నెలల అనంతరం సర్టిఫికెట్ అందించినట్లు ఆమె పేర్కొన్నారు.



## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**మధిర, ఫిబ్రవరి 17 (నినాదం):**

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘంలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి మంగళవారం అన్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదాతలు మిట్టపల్లి పుల్లారావు ధర్మపత్ని స్వరూపారాణి, కటికల వెంకటేశ్వరరావు సరోజినీ గార్ల జ్ఞాపకార్థం వారి కుమార్తె అల్లుడు చింతల గోపాల్ వెంకట కళ్యాణి, లేటు శీలం సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్య వరప్రసాద్ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్ మోహన్ రావు, రచ్చ శ్రీనివాసరావు, మరియు కమిటీ సభ్యులు, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నివారణ, చట్టాలపై అవగాహన కల్పించేందుకు రథయాత్ర

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం)**

జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్ అధ్వర్యంలో సాధన సంస్థ ఎన్జీవో ద్వారా బాల్య వివాహాల నివారణ, వాటి చట్టాలపై అవగాహన కల్పించేందుకు రథయాత్రను ఏర్పాటు చేయగా జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఖుష్బు ప్రారంభించారు. మంగళవారం కోర్టు ఆవరణలో జండా ఊపి మేజిస్ట్రేట్ ప్రారంభించారు. ఈ రథయాత్ర నిజామాబాద్ జిల్లాలో నెల రోజుల పాటు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ పద్మ, డీసీపీవో చైతన్య, సాధన సిబ్బంది మధుసుదన్, వినీష్, నిరీక్షణ తదితరులు పాల్గొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా న్యాయసేవాధికారి సంస్థ సూపరింటెండెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయకులకు అన్నప్రసాద పంపిణీ

**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 ( నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.దత్త జయంతి,కార్తీక పౌర్ణమి, అమావాస్య,పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్న ప్రసాదం,స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈరోజు మాఘ అమావాస్య పురస్కరించుకొని మంగళ వారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ నందకిషోర్,కవిత,అరుణ, సాయి ప్రకాష్, వెంకటయ్య పద్మ,వెంకటేశ్వర రావు, గురునాథ్, హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

**నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు ఫిబ్రవరి 17 (నినాదం):**

రాబోవు వేసవికాలంలో నియోజకవర్గంలో ఏడు మండలాల్లో ఎక్కడా కూడా త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు తక్షణ చర్యలు చేపట్టాలని పినపాకనియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం మణుగూరులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారుల సమావేశంలో అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోవు వేసవి సీజన్ ను ముందుగానే అంచిన వేసుకొని ఎక్కడ కూడా మంచినీటి ఎద్దడి రాకుండా మిషన్ భగీరథ పంపులు లీకేజీలు, ఆర్డబ్ల్యూసీ అధికారులు గ్రామాల్లో చేతిపంపులు రిపేర్లు వెంటనే చేపట్టాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా ఆళ్లపల్లి మండలంలో వేసవికాలంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉంటుందని ముందస్తు ప్రణాళికతో మంచినీటి ఎద్దడిరాకుండా అధికారులందరూ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఎక్కడ కూడా త్రాగినీటి సరఫరా లో రాజీపడేది లేకుండా సమర్థవంతంగా ప్రజలకు త్రాగినీటిని అందించే బాధ్యత అధికారులు దేనని ఆయన స్పష్టం చేశారు. సమగ్ర నీటి సరఫరా ప్రణాళిక పైప్ లైన్ల ద్వారా సరఫరాతో పాటు అవసరమైన వాటర్ ట్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో హ్యాండ్ పంపులు ద్వారా ప్రత్యామ్ ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. మంచినీటి సరఫరాలో ఇప్పటివరకు వచ్చిన సాంకేతిక సమస్యలను తక్షణ పరిష్కార దిశగా పైపులు లీకేజీలు మోటార్లు లోపాలు ఓవర్ హెడ్ ట్యాంకులు మరమ్మత్తులు. వాల్వాల సమస్యలు పనిచేయని బోరు పంపులు వెంటనే రిపేర్లు చేసి సకాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడ కూడా నిధులు లేని సమస్య రాకుండా అవసరమైన తక్షణ చర్యలు చేపట్టాలని అందుకు కావలసిన నిధులను మంజూరు చేసే బాధ్యత నాదేనని ఆ సమాచారాన్ని నాకు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలని ఆయన సూచించారు. అలాగే ఏడు మండలాల్లో నెలవారి మెయింటింగ్స్ పద్ధతి నీటి ట్యాంకులు, బోరు మినీ వాటర్ సప్లై స్కీమ్స్, మిషన్ భగీరథ పైపులు ప్రతినెల సాంకేతికంగా తనిఖీ చేసి మెయింటినెన్స్ ప్రకారం రిజిస్టర్ నిర్వహించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో ఏడు మండలాల్లో ఎక్కడ నీటి సమస్య రాకుండా అధికారులు ఏ మండలానికి ఆ మండలంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్షణ చర్యలు చేపట్టాలని అని సూచించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు పై తక్షణ చర్యలు తీసుకునేందుకు వెనకాడ భోమని ఆయన హెచ్చరించాడు. అలాగే శాఖల సమన్వయం ముఖ్యంగా అవసరం ఉంటుందని, ఇందులో ఆర్డబ్ల్యూఫ్ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ శాఖల పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు నిరంతరయంగా మంచినీటి సరఫరా అందించే బాధ్యత అధికారులేదని అని ఆయన సూచించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అని ఆయన అన్నారు. వేసవిలో నీటి సమస్య రాకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం, ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ దేయమని అందుకు కావలసిన సహకారం అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూసి అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఈఈ తిరుమలేష్, నియోజకవర్గ స్థాయి వ్యాప్తంగా ఎంపీడీవోలు, ఎంపీఓలు, మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్, డి ఈ లు, ఏఈలు ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది మండల స్థాయి పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.





## పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గం మద్దిమడుగు గ్రామంలోని పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. దేవాలయంలో ముందుగా వినాయకుడును దర్శించుకుని, గజస్తంభం వద్ద నమస్కరించారు. అనంతరం ప్రధాన ఆలయంలో ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి ఆలయ చరిత్ర, విశిష్టతను వివరించారు. ఆలయంలోని శివలింగాన్ని దర్శించుకున్నారు. వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాదాలు ప్రసాదించారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**ఆంధ్ర నుంచి తెలంగాణకు ఇసుక తరలింపు అడ్డుకట్ట**





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం )**

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్ల పై ఖమ్మం పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ పలు వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం తెల్లవారుజామున సత్తుపల్లి మండలం గంగారం సెంటర్ చెక్‌పోస్ట్ వద్ద ఆంధ్ర నుండి సత్తుపల్లి ప్రాంతానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్, ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కంచికచర్ల మండలం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఏపీ 39 5777, ఏపీ 39 డబ్ల్యూ 1888 నంబర్ గల రెండు లారీలను తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ శివారులో పట్టుకు న్నారు. స్థానిక ఎస్ఐకు వచ్చిన సమాచారం మేరకు వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. ఇక ఏపీ 39 డబ్ల్యూ 2998 నంబర్ గల టిప్పర్ అనుమతులు లేకుండా వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలోకి ప్రవేశించగా సత్తుపల్లి బ్రేక్ ఇన్‌స్పెక్టర్, స్థానిక పోలీసులు అప్రమత్తమై వాహనాన్ని ఆపి వేంసూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.మల్కాపురం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను బాణాపురం గ్రామ సమీపంలో పట్టుకుని ముదిగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే లారీ యజమానులు, ఏజెంట్లు, డ్రైవర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు మరింత కట్టుదిట్టం చేస్తామని స్పష్టం చేశారు.

## భూసేకరణలో పారదర్శకత.. రైతులకు పూర్తి భరోసా

**నిబంధనల మేరకు గరిష్ట పరిహారం జమ... నిర్వాసితులతో కలెక్టర్ సమీక్ష సమావేశం**





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం):**

సీతారామ ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన భూ సేకరణలో పూర్తి పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం గరిష్ట పరిహా రం మంజూరు చేసి భూ నిర్వాసి తుల ఖాతాల్లో జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపా రు.మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలకు చెందిన భూ నిర్వాసిత రైతులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ సీతారామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేపట్టాల్సి వచ్చింద న్నారు. ఇందుకోసం భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించా మని, ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి వాటికి తగిన పరిష్కారం చూపామని తెలిపారు.ప్రాజెక్ట్ అమలుతో సాగునీరు అందుబాటులోకి వచ్చి భూములు సారవంతం అవుతా యని, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర చెల్లించ డం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబం ధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపుసెట్లు, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణా లకు వేరుగా పరిహారం చెల్లించామ ని వెల్లడించారు. సుబాబుల్ చెట్లకు అటవీశాఖ అంచనాల ప్రకారం పరిహారం అందించామని, రైతుల అభ్యర్థన మేరకు మరోసారి అటవీశాఖ అధికారులతో పరిశీ లన జరిపించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌గా తనకు ఉన్న అధికారాల మేరకు గరిష్ట పరిహారం అంద జేశామని, భూ నిర్వాసితులందరూ ప్రాజెక్ట్ పనులకు సహకరించి ఎటువంటి ఆటంకాలు కలగ నీయవద్దని కోరారు.ఈ సమావే శంలో ఎస్‌డీసీ ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఈఈ కె. బాబూరావు, డీఈ ఎస్. కిషోర్, సింగరేణి మండల తహసీల్దార్ ఆనంతుల రమేష్, నిర్వాసిత రైతులు తదిత రులు పాల్గొన్నారు.




## మలబార్‌లో నెక్లెస్ మేళా

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం)**

మలబార్ గోల్డ్ , డైమండ్స్ నిజామాబాద్ షోరూంలో 6 వార్షికోత్సవ సందర్భంగా స్టోర్ ఇంచార్జ్ అక్షయ్, మేనేజర్ ఫెరోస్ లు వినియోగదారులచే నెక్లెస్ మేళాను ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 22 వరకు నెక్లెస్ మేళ ప్రదర్శన నిర్వహిస్తారని, ఆభరణాల అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి నగిషీ చెక్కి తయారు చేసినవని అన్నారు. 22 క్యారెట్ల పాత బంగారు నగల మార్పిడి పై 0% తగ్గింపు. ఈ పరిమిత కాలపు ఆభరణాల ప్రదర్శనలో అద్భుతమైన బంగారు రత్నాలు , వజ్రాలతో కూడిన నెక్లెస్ ఆభరణాల లభిస్తాయని, ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు , ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ , బంగారం మార్పిడిపై 0 తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ , బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ వైద్య సేవలపై జిల్లా ఆరోగ్యశాఖ దృష్టి

**కలెక్టర్ ఆదేశాలతో రెండు ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ**

**కొత్తగూడెం, ఫిబ్రవరి17(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ నేతృత్వంలో పాల్వంచలోని శ్రీ గౌరీ ఆసుపత్రి మరియు కొత్తగూడెంలోని ఉష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వివరాలు, చట్టబద్ధ అనుమతులు, అవసరమైన పత్రాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గతంలో బాధితుడు చేసిన ఫిర్యాదును దృష్టిలో ఉంచుకుని సంబంధిత రోగి వివరాలు, చికిత్స ప్రక్రియ, రికార్డులను సేకరించి పరిశీలించినట్లు తెలిపారు. వైద్య సేవల నాణ్యత, నియమ నిబంధనల అమలు విషయంలో ఎలాంటి లోపాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, డిపిఎంఓ మోహన్ పాల్గొన్నారు.

ఎడిటోరియల్

# వన్యప్రాణులను కాపాడుకుందాం !

ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరా లు ఇంతకు మించి దారుణాలు ఎదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసి నప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయ త్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సం బంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవ సరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతు న్నాయి.ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జన గామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

## మేయర్ స్వామికి గోటికార్ కిషన్ జీ సన్మానం

### ఎన్నికైనందుకు శుభాకాంక్షలు
### అభివృద్ధికి సంపూర్ణ మద్దతు హామీ



**రామగుండం, ఫిబ్రవరి 17 (నినాదం) :** రామగుండం నూతన మేయర్ మహంకాళి స్వామిని బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ మర్యాదపూర్వకంగా కలిసారు. నగరపాలక సంస్థకు ఇటీవల నూతన మేయర్‌గా ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఆయన్ని కలుసుకొని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిషన్ జీ రామగుండం తాజా పరిణామాలపై చర్చించారు. పాలనపరంగా తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా మేయర్ కు హామీ ఇచ్చారు. కిషన్ జీ వెంటమైనారిటీ రాష్ట్ర కార్యదర్శి జమీల్, బీసీ నాయకులు చవారు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## గంజాయితో మహాశివుడికి అపచారం

### దుండుగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం



**హైదరాబాద్,ఫిబ్రవరి 17(నినాదం)** శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# సర్వదేవతా వ్రతాల పూజలకు ఉద్దిష్టం ఫాల్గుణం..

**శ్రీమహావిష్ణువుకు ఇష్టమైన మాసాల్లో ఫాల్గుణం ఒకటి. పూర్ణిమ తిథిలో చంద్రుడు పూర్వ ఫల్గుణి లేదా ఉత్తర ఫల్గుణి నక్షత్ర సమీపంలో సంచరిస్తే, ఆ మాసాన్ని 'ఫాల్గుణి'గా పరిగణిస్తారు. ప్రధానంగా విష్ణు ప్రీతికరం అంటోంది భాగవతం. చైత్రాది మాసాల క్రమంలో చిట్ట చివరిది ఫాల్గుణం. ఇంతకు ముందు పదకొండు నెలల్లో చేసిన దేవతా పూజలు, వ్రతాలు ఈ చివరి మాసంలో మరో సారి ఆచరించడం విశేషం. అందుకే సర్వ దేవతా వ్రత సమాహారంగా, సర్వవ్రత సింహావ లోకనంగా కనిపిస్తుంది ఫాల్గుణ మాసం.**

ఫాల్గుణ మాసంలో ప్రతి తిథికీ ఒక ప్రత్యేకత ఉంది. ఫాల్గుణ శుద్ధ పాడ్యమి నుంచి పన్నెండు రోజులు పయోవ్రతం ఆచరించి మహా విష్ణువుకు క్షీరాన్నం నివేదిస్తే అభీష్ట సిద్ధి కలుగుతోందని భాగవత పురాణం వివరిస్తోంది. అదితి పయోవ్రతం ఆచరించి వామనుడిని పుత్రుడిగా పొందింది. విష్ణుపూజకు 'పయోవ్రతం' విశిష్టమైంది. దీన్ని శుద్ధ పాడ్యమి నాడు ప్రారంభించి పన్నెండు రోజుల పాటు కొనసాగిస్తారు. సమీపంలోని నదుల్లో స్నానమాచరించి, సూర్యుడికి అర్ఘ్యమిచ్చి, విష్ణువును షోడశోపచా రాలతో పూజించి, పాలను నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. పయస్సు అంటే పాలు. అదితి ఈ వ్రతం ఫలితం వల్లే వామనుడు జన్మించాడట.

హరిహరసుతుడు అయ్యప్ప స్వామి, పాలకడలి నుంచి లక్ష్మీదేవి ఇదే మాసంలో జన్మించారు. ఇక మహాత్ములైన శ్రీకృష్ణ చైతన్యులు, రామకృష్ణ పరమహంస, స్వామి దయానంద సరస్వతిలు జననం కూడా ఈ మాసంలోనే జరిగింది. అర్జునుడి జన్మ నక్షత్రం కూడా ఇదే కాబట్టి 'ఫల్గుణ' అనే పేరుంది. కురు పాండవుల్లో కొందరు ఫాల్గుణ మాసం లో జన్మించినట్లు చెబుతారు. ఫాల్గుణ బహుళ అష్టమినాడు ధర్మరాజు, ఫాల్గుణ శుద్ధ త్రయోదశి రోజున భీముడు, దుర్యోధనుడు, దుశ్శాసనులు జన్మించినట్లు పురాణాలు తెలుపుతున్నాయి.

లక్ష్మీనారాయణులు, పార్వతీ పరమేశ్వరుల్ని శుద్ధ తదియనాడు పూజించి నైవేద్యం సమర్పిస్తారు. ఈ మాసంలో రెండు రోజులు వినాయకుణ్ని ఆరాధిస్తారు. శుక్ల పాడ్యమి, చతుర్థినాడు అవిఘ్న, పుత్ర గణపతి వ్రతాల్ని ఆచరిస్తారు. శుద్ధ ద్వాదశి పయోవ్రతానికి చివరిరోజు. ఈ రోజున నరసింహస్వామిని పూజిస్తారు. దివ్యౌషధంగా భావించే ఉసిరిని శుద్ధ ఏకాదశినాడు పూజించి, ఆ చెట్టు వద్దనే 'అమలక ఏకాదశి' వ్రతం నిర్వర్తిస్తారు. దీన్ని 'అమృత ఏకాదశి' గా పరిగణిస్తారు. మదురైలోని మీనాక్షీ సుందరేశ్వరుల కల్యాణం రోజు ఇది. అందుకే శివ పూజ చేస్తారు.వసంత పంచమి నుంచి ఫాల్గుణ పూర్ణిమ ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటుంది. కనువిందు చేస్తుంది.



చలి పూర్తిగా తగ్గదు. నులివెచ్చదనం ప్రాణానికి హాయి కలిగిస్తుంటుంది. ఫాల్గుణ మాసంలో అతి ముఖ్యమైంది వసంతోత్సవం. ఇది కాముని పండుగ, హోలికా పూర్ణిమ, కామ దహనం పేరుతో ప్రఖ్యాతి చెందింది. ఈ పర్వదినాన శివుడు, మన్మథుడు, కృష్ణుడు, లక్ష్మీదేవి పూజలందు కుంటారు. ఫాల్గుణ మాసంలో పూర్ణిమ రోజున హోళీ పండుగను నిర్వహిస్తుంటారు. ఈ పూర్ణిమ శక్తితో కూడినది. ఏ సంవత్సరమైనా పూర్ణిమ, ఉత్తర ఫల్గుణి కలిసి వస్తే ఆరోజున మహాలక్ష్మిని షోడశోపచారాలతో ఆరాధించి లక్ష్మి అష్టోత్తర శతనామాలు కనక ధారా స్తోత్రాలను పారాయణం చేయడం మంచిది.
హోళి రోజున లక్ష్మీదేవిని ఆరాధిస్తే సమస్త శుభములు కలుగుతాయని పెద్దలవా క్కు.కొన్ని దక్షిణాది ఆలయాలలో ఫా ల్గుణ పూర్ణిమను చాలా గొప్పగా చేస్తారు.

ఫాల్గుణ బహుళ పాడ్యమినాడే రావణుడితో యుద్ధానికి వానర సైన్యాన్ని వెంటబెట్టుకొని శ్రీరాముడు లంకకు వెళ్లాడు. చవితినాడు 'సంకట గణేశ' వ్రతం ఆచరిస్తారు. బహుళ అష్టమి నాడు సీతాదేవి భూమి నుంచి ఆవిర్భవించింది. ఫాల్గుణంలో గోదానం, ధనదానం, వస్త్రదానం, గోవిందుడికి ప్రీతి కలిగిస్తాయని శాస్త్రవచనం. అందుకే ఆ రోజున రామాయణాన్ని చదివి, సీతారాముల్ని కొలుస్తారు.
ఫాల్గుణ బహుళ ఏకాదశినాడు రావణ కుమారుడు ఇంద్రజిత్తు, లక్ష్మణుడు మధ్య ప్రారంభమైన సమరం త్రయోదశి దాకా కొనసాగింది. రావణ బ్రహ్మను శ్రీరాముడు అమావాస్య రోజు వధించాడు. బహుళ అమావాస్య నాడు పితృదేవతలకు పిండప్రదానం చేసి, అన్నదానం చేస్తారు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

## కోర్టుకు చేరిన పోలీసు, వకీళ్ల పంచాయితీ

అధికారులపై ఖని కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్
బాధ్యులుగా వన్‌టౌన్ సీఐ, ఎన్నికల అధికారి
సిఐ గన్‌మెన్ పైనా చర్యలు కోరిన బాధిత న్యాయవాది
విచారణ రేపటికి వాయిదా




**పూర్మశ్రీనివాస్ స్పెషల్ కరస్పాండెట్, (నినాదం):** 'ఖని'లో పోలీసులు, న్యాయవాదుల మధ్య తలెత్తిన వివాదం చివరకు కోర్టు మెట్లెక్కింది. తనకు న్యాయం చేయాలంటూ ఓన్యాయవాదే న్యాయ స్థానాన్ని ఆశ్రయించటం స్థానికంగా ఆసక్తిగా మారింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 10న ఎల్బీనగర్‌లో కోర్టు నుంచి ఇంటికి వెళుతున్న న్యాయవాది మార్కాపూరి తిలక్‌ను పోలీసులు అడ్డగించారు. అంతేకాకుండా తన కేసుకు సంబంధించిన డబ్బులు సైతం లాక్కొని స్థానిక సీఐ గన్ మెన్ సదరు న్యాయవాదిపై చేయి చేసుకున్నాడు. ఈ విషయమై రెండు రోజుల క్రితం బార్ అసోసియేషన్ రామగుండం సీపీకి ఫిర్యాధు సైతం చేసారు. అక్కడినుండి ఎలాంటి స్పందనా లేకపోవటంతో మంగళవారం గోదావరిఖని రెండవ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్‌ను బాధితుడు తిలక్ ఆశ్రయించాడు. బిఎన్ఎస్ఎస్ పలు సెక్షన్ల కింద సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరాడు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి విచారణ రేపటికి వాయిదా వేసినట్లు బాధితుడు తెలిపాడు.

# ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

## నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,(నినాదం)** సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది.నాలుగువారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వ హించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యా నించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘట నలో ప్రత్యూష మరుసటి రోజు మర ణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యా యత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు.
సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది.ఈక్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్దార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీం కోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్దార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మా సనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.







# అన్నదాతకు 'యాప్' ఉరి!

## సాంకేతికత ముసుగులో సాగును చంపేస్తున్న సర్కార్!

**తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం అంటేనే ఒక పోరాటంగా మారింది. ఆకాశం వైపు చూసి వర్షం కోసం ఎదురుచూడటం రైతుకు అలవాటే కానీ, ఇప్పుడు ఒక బస్తా యూరియా కోసం చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ వైపు దీనంగా చూడాల్సి రావడం రాష్ట్ర సాగు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఘట్టం. పారదర్శకత పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా బుకింగ్ యాప్' ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అన్నదా తల పాలిట యమపాశంగా మారింది. పంట తొలి దశలో అత్యంత కీలకమైన యూరియాను పంపిణీ చేయడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాలు సాగు రంగాన్ని కుదేలు చేస్తున్నాయి.**




**యాప్‌లో నిల్వలు సున్నా.. రైతు కళ్లలో కన్నీరు**

రాష్ట్రవ్యాప్తంగా సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వరి, మొక్కజొన్న వంటి పంటలు ఇప్పుడు పూత మరియు ఖాత దశకు చేరుకున్నాయి. కంకి బలంగా రావాలన్నా, గింజ గట్టి పడాలన్నా ఈ సమయంలో నత్రజని (యూరియా) అందించడం తప్పనిసరి. కానీ, రైతులు ఫర్టిలైజర్ షాపుల దగ్గరకు వెళ్తే అధికారులు మరియు డీలర్లు 'యాప్' మంత్రం జపిస్తున్నారు. ప్రభుత్వం యూరియా పంపిణీని యాప్ పరిధిలోకి తీసుకురావడంతో, అందులో స్టాక్ ఉంటేనే బస్తా ఇవ్వాలనే నిబంధన పెట్టారు. అయితే, దురదృష్టవశాత్తు గత కొద్ది రోజులుగా ఈ యాప్‌లలో స్టాక్ నిల్వలు 'జీరో' అని చూపిస్తున్నాయి. గోడౌన్లలో బస్తాలు మూలుగుతున్నా, యాప్‌లో పర్మిషన్ లేదనే సాకుతో రైతులకు ఎరువులు నిరాకరిస్తున్నారు. ఈ జాప్యం వల్ల పంట ఎదుగుదల ఆగిపోయి, దిగుబడి గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**డిజిటల్ అక్షరాస్యత లేని రైతుపై సాంకేతిక భారం**

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని వేలాది మంది రైతులకు కనీసం స్మార్ట్ ఫోన్ వాడటం కూడా తెలియదు. ఇప్పటికీ సాధారణ ఫోన్లు వాడుతూ, కేవలం ఫోన్ కాల్స్ కే పరిమితమయ్యే అన్నదాతలపై ఈ 'డిజిటల్ బుకింగ్' భారం మోపడం ఎంతవరకు సమంజసం? ప్రభుత్వం తన అసమర్థతను దాచుకోవడానికి సాంకేతికతను ఒక సాకుగా వాడుకుంటోందని విమర్శలు వస్తున్నాయి. ప్రతి రైతు దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటుందని భావించడం ప్రభుత్వ అవివేకమే అవుతుంది. ఒకవేళ ఫోన్ ఉన్నా, సర్వర్ డౌన్ సమస్యలు, నెట్‌వర్క్ ఇబ్బందులు రైతులకు చుక్కలు చూపిస్తున్నాయి. బుకింగ్ కోసం మీ-సేవ కేంద్రాల చుట్టూ, ఇంటర్నెట్ సెంటర్ల చుట్టూ తిరగలేక రైతు తన సాగు పనులను వదులుకోవాల్సి వస్తోంది. టెక్నాలజీ అనేది సామాన్యుడికి వెసులుబాటు కల్పించాలి కానీ, అతన్ని ఇబ్బందుల పాలు చేసే సంకెళ్లుగా మారకూడదు.

**పెట్టుబడి వృథా.. ఆర్థిక సంక్షోభం వైపు అడుగులు**

రైతు ఇప్పటికే విత్తనాలు, దుక్కులు, కూలీలు మరియు పురుగుల మందుల కోసం వేల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టాడు. ఈ దశలో యూరియా అందకపోతే ఆ పెట్టుబడి అంతా వృధా అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. చాలా చోట్ల రైతులు ఎరువుల కోసం అర్ధరాత్రి నుండే ఫర్టిలైజర్ షాపుల ముందు పడిగాపులు కాస్తున్నారు. ఎండలో గంటల తరబడి నిల్చున్నా, చివరకు యాప్ సమస్య అని చెప్పి ఖాళీ చేతులతో వెనక్కి పంపడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది. ఇది కేవలం ఒక బస్తా ఎరువు సమస్య కాదు, ఒక కుటుంబం యొక్క జీవనాధార సమస్య. ప్రభుత్వం ఈ క్లిష్ట పరిస్థితిని గమనించకుండా కేవలం డిజిటల్ లెక్కలకే పరిమితమైతే, అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

**రాజకీయ పర్యవసానాలు, ప్రభుత్వానికి హెచ్చరిక**

అన్నదాత ఆగ్రహం ఏ ప్రభుత్వానికైనా ప్రమాదకరమే. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఎరువుల కోసం రోడ్లపైకి వస్తున్న రైతులను చూస్తుంటే పరిస్థితి చేయి దాటుతోందని అర్థమవుతోంది. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం కాదు, సాగుకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించడమే అసలైన రైతు పక్షపాతమని వారు గుర్తు చేస్తున్నారు. ఈ అసంతృప్తి ఇలాగే కొనసాగితే, రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. రైతు కన్నీటిపై అధికారం నిలబడదని పాలకులు గుర్తించాలి.

**యాప్ రద్దు – రైతులకు భరోసా! తక్షణ డిమాండ్**

ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడాలి. రైతుకు కావాల్సింది ఎరువు, యాప్ లో అంకెలు కాదు. పాత పద్ధతిలోనే ఫర్టిలైజర్ డీలర్ల వద్ద మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్) ద్వారా ఆధార్ కార్డు ఆధారంగా నేరుగా యూరియా అందేలా చూడాలి. ప్రతి మండలం మరియు జిల్లా కేంద్రంలో నిల్వలను అందుబాటులో ఉంచాలి. కొరత రాకుండా ముందుగానే అంచనా వేసి సరఫరా పెంచాలి. ప్రభుత్వ యంత్రాంగం కేవలం పర్యవేక్షణకు పరిమితమై, రైతు సహకార సంఘాల ద్వారా పంపిణీని వేగవంతం చేయాలి. టెక్నాలజీని రైతు కన్నీళ్లు తుడవడానికి ఉపయోగపడాలి కానీ, కన్నీళ్లు పెట్టించడానికి కాదని ప్రభుత్వం గ్రహించాలి.తెలంగాణ అన్నదాత ఇప్పుడు ఒక చౌరస్తాలో నిలబడి ఉన్నాడు. ఒకవైపు ప్రకృతితో పోరాటం, మరోవైపు ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ సాంకేతిక అడ్డంకులు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ 'యాప్' విధానాన్ని రద్దు చేసి, రైతులకు అండగా నిలవాలి. యూరియా కొరతను తీర్చి సాగును రక్షించకపోతే రేపు సామాన్యుడికి మెతుకు కరువయ్యే రోజు వస్తుంది. ఇప్పటికైనా యాప్ విధానాన్ని పక్కన పెట్టి రైతు గుండెల్లో ధైర్యాన్ని నింపేలా ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని యావత్ రైతాంగం డిమాండ్ చేస్తోంది



**వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## మేకలపై చిరుత దాడి



**అనంతపురం,(నినాదం):** గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్ మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసు ఐఏఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17(నినాదం):** వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది. ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఏఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,(నినాదం):** వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

# 'రాగి ఆవిరి కుడుము'..

## ఇలా చేస్తే ఉక్కు లాంటి బలం మీ సొంతం..!



రాగులతో ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అయితే రాగులతో జావ మాత్రమే కాదు.. వివిధ రకాల వంటకాలు కూడా చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొందరు రాగులతో రాగిముద్దలు, ఇడ్లీ, దోసెలు, చపాతీల రూపంలో చేసుకుంటారు. అయితే మరికొందరు లడ్డూ, కేక్?, హల్వా, పూరీ, పరోటా వంటివీ చేసుకుంటూ ఉంటారు.రాగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. ఇక అధిక బరువుతో బాధపడే వారు రాగులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే రాగి ఆవిరి కుడుము తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణుల మాట.. మరి రాగి ఆవిరి కుడుము ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందాం..

**రాగి ఆవిరి కుడుము తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. రాగి పిండి ఒక కప్పు, ఉప్పుడు బియ్యం (లేదా మామూలు బియ్యం) అర కప్పు, మినపప్పు 1/4 కప్పు, అలాగే ఉప్పు రుచికి సరిపడా, నీళ్లు తగినన్ని తీసుకోవాలి.**



ఇక రాగి ఆవిరి కుడుము తయారీ విధానం చూస్తే.. ముందుగా మినపప్పు, బియ్యాన్ని శుభ్రంగా కడగాలి. అలా 4 లేదా 5 గంటల పాటు నానబెట్టుకోవాలి. ఇప్పుడు నానిన పప్పు, బియ్యాన్ని మిక్సీ జార్ లో వేసుకుని కొద్దిగా నీళ్లు పోసి మెత్తగా గ్రైండింగ్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ పిండిలో ఒక కప్పు రాగి పిండిని వేసి ఉండలు లేకుండా బాగా కలిపేసుకోవాలి. అవసరమైతే మరికొన్ని నీళ్లు పోసి ఇడ్లీ పిండి కన్సిస్టెన్సీ వచ్చేలా చూసుకోవాలి.

ఇప్పుడు ఈ మిశ్రమాన్ని కనీసం 7 నుంచి 8 గంటల పాటు రాత్రంతా పులియబెట్టాలి. ఇలా చేయడం వల్ల కుడుములు సాఫ్ట్‌గా వస్తాయి. ఇప్పుడు పులిసిన పిండిలో రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు ఆవిరి కుడుము పాత్రను లేదా ఇడ్లీ పాత్రను తీసుకుని దానికి కొద్దిగా నెయ్యి లేదా నూనె రాసుకోవాలి.

ఇప్పుడు పాత్రలో పిండిని వేసి ఆవిరి మీద 10 నుండి 15 నిమిషాల పాటు ఉడికించుకోవాలి. అలా కుడుము ఉడికిన తర్వాత కొద్దిసేపు చల్లారనిచ్చి తీసుకోవాలి. అంతే రాగి ఆవిరి కుడుము రెడీ అయినట్టే.. ఇప్పుడు ఈ రాగి ఆవిరి కుడుమును వేడివేడిగా అల్లం చట్నీ లేదా వేరుశనగ చట్నీతో తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

# బరువు తగ్గాలా?

## చికెన్‌తో వెజ్ సలాడ్ ఒక్క మూడు నెలలు తినండి!



**కొవ్వు తగ్గడానికి చికెన్ వెజ్ సలాడ్‌లు మనం బరువు తగ్గటం కోసం కార్బోహైడ్రేట్ లు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తినటం ఆపి, ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తినటం అలవాటు చేసుకోవాలి. చికెన్ బ్రెస్ట్‌లో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది, కొవ్వు చాలా తక్కువ ఉంటుంది. వివిధ రకాల కూరగాయలు పీచు పదార్థాన్ని, మన శరీరానికి అవసరమైన సూక్ష్మ పోషకాలను అందిస్తాయి.ఇది మన ఆకలిని తగ్గిస్తుంది. పొట్ట నిండిన ఫీలింగ్ కలిగిస్తుంది.**

గ్రిల్డ్ చికెన్ ,వెజ్ సలాడ్ గ్రిల్డ్ చికెన్ ముక్కలు, సన్నగా తరిగిన కీరా దోసకాయ, టమాటో, ఉల్లిపాయలను, క్యాప్సికమ్ ముక్కలు, క్యారెట్, తురిమిన క్యాబేజ్, ఒక పచ్చి మిర్చి ఒక గిన్నెలో తీసుకోండి. దీనికి కొత్తిమీర, తాజా నిమ్మరసం కలపండి. చిటికెడు మిరియాలపొడి, కొద్దిగా ఉప్పుతో రుచి సరిచూసుకోండి. ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్ మాత్రమే వాడండి, అంతకు మించి కాదు. మెరుగైన రుచి కోసం చల్లగా ఉండేలా ఫ్రిజ్ లో పెట్టి ఉపయోగించుకుంటే మంచిది. చికెన్ ఇలా ఎలా తిన్నా బెస్ట్ నే చికెన్ ను గ్రిల్ లా కానీ, తందూరీ లా కానీ, చికెన్ ఉడకబెట్టి కానీ ఈ వెజ్ సలాడ్ లో వేసుకుని తినండి. ఇది మీకు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అయితే చికెన్ వెజ్ సలాడ్ తినేవారు ఇందులో క్రీమ్ లను ఉపయోగించవద్దు. పెప్పర్, సాల్ట్, ఆలివ్ ఆయిల్ తో డ్రెస్సింగ్ చేస్తే బెస్ట్ రిజల్ట్స్ ఉంటాయి.

మూడు నెలలు ఆహారం ఇలా తీసుకుంటే మీ శరీరంలో మార్పు వీటిని క్రమం తప్పకుండా వ్యాయామం, మంచి నిద్రతో పాటు తీసుకోవడం ముఖ్యం. కేలరీల లోటును సాధించడానికి తీసుకునే ఆహార మోతాదు విషయంలో కూడా జాగ్రత్త ఉండాలి, నిర్దిష్ట మోతాదులోనే తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు క్రమంగా పొట్ట చుట్టూ కొవ్వు తగ్గడానికి ఎంతగానో దోహదపడతాయి. మూడు నెలలు ఇలా చేసి చూడండి.. మీ శరీరంలో మార్పును మీరే గమనించండి.





## బెంగాలీ కంచ్‌కోలర్ కోఫ్తా

**కావలసిన పదార్థాలు:** అరటి కాయలు- రెండు (ఉడికించి,ముద్దగా చేసినవి), ఆలుగడ్డలు-రెండు(ఉడికించి, ముద్దగా చేసినవి), టమాటా ప్యూరీ-అర కప్పు, కొబ్బరి తురుము- స్పూను, పసుపు-స్పూను, పచ్చిమిర్చి ముక్కలు- స్పూను, అల్లం ముక్కలు- పావుస్పూను, జీలకర్ర పొడి-అర స్పూను, ధనియాల పొడి-స్పూను, కారం-రెండు స్పూన్లు, జీలకర్ర- స్పూను, ధనియాలు-రెండు స్పూన్లు, తేజ్ పత్తా-ఒకటి, దాల్చిన చెక్క- చిన్నది, యాలకులు- రెండు, లవంగాలు-నాలుగు, కొత్తిమీర తరుగు-రెండు స్పూన్లు, చక్కెర- స్పూను, ఉప్పు, నూనె, నీళ్లు- తగినంత.



**తయారుచేసే విధానం:**
ఓ గిన్నెలో అరటి, ఆలూని తీసుకోవాలి. ఇందులో కారం, జీలకర్ర పొడి, ధనియాల పొడి, పసుపు, ఉప్పు వేసి కలపాలి. ఈ కోఫ్తా మిశ్రమాన్ని నిమ్మకాయ సైజు ముద్దలుగా చేసుకుని నూనెలో వేయించి పక్కనపెట్టుకోవాలి. ఓ ప్యాన్‌లో జీలకర్ర, ధనియాలు, దాల్చిన చెక్క తేజ్‌పత్తా, లవంగాలు, యాలకులను వేయించి, చల్లారాక మిక్సీలో వేసి మసాలా పొడి చేయాలి. చిన్న గిన్నెలో పసుపు, ధనియాల పొడి, కారం, జీలకర్ర పొడి, అర కప్పు నీళ్లు కలిపి కారం మిశ్రమాన్ని చేసి పెట్టుకోవాలి. ప్యాన్‌లో కాస్త నూనె వేసి జీలకర్ర, ఎండు మిర్చి చిటపటలాడాక, అల్లం, కొబ్బరి తురుము వేసి వేయించాలి. మసాలా పొడి, టమాటా ప్యూరీ, కారం మిశ్రమం కలపాలి. రెండు నిమిషాల తరవాత కప్పు నీళ్లు, చక్కెర, ఉప్పు చేర్చాలి. పది నిమిషాల తరవాత అంతా దగ్గరవుతుంటే కోఫ్తాలను వేసి మంట తగ్గించాలి. రెండు నిమిషాల తరవాత స్టవ్ కట్టేసి కొత్తిమీర తరుగు వేస్తే కంచ్‌కోలర్ కోఫ్తా కర్రీ సిద్ధం.

**ఉల్లి రవ్వ భాక్రి**
**కావలసిన పదార్థాలు:**
రవ్వ - కప్పు, ఉల్లి - కప్పు, కొబ్బరి తురుము - రెండు స్పూన్లు, బెల్లం పొడి- స్పూను, కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు, పచ్చి మిర్చి - స్పూను, పసుపు - స్పూను, నెయ్యి, ఉప్పు, నీళ్లు - తగినంత.

**తయారుచేసే విధానం:**
కప్పున్నర నీళ్లలో రవ్వను అరగంట పాటు నానబెట్టి నీటిని వడగట్టాలి. ఈ రవ్వను ఓ గిన్నెలోకి తీసుకుని మిగతా దినుసులన్నీ కలపాలి. తగినంత ఉప్పు వేసుకోవాలి. టమాటా అంత రవ్వ మిశ్రమ ముద్దని తీసుకుని నెయ్యి రాసిన పెనంమీద తట్టాలి. కాస్త కాలాక ఇంకొంచెం నెయ్యి వేసి రెండు వైపులా కాలిస్తే ఉల్లి రవ్వ భాక్రి సిద్ధం

## శ్రీఆంజనేయస్వామి ఆలయంలో
# భక్తులకు అన్నప్రసాద వితరణ



**కోరుట్ల, ఫిబ్రవరి 17(నినాదం):** సనాతన ధర్మ ప్రచార సమితి అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల,దాతల సహకారం తో అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 800 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.అన్నదానం మహత్తు చాటేలా ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేశారు. ఆలయ అర్చక దంపతులు దివాకర్ శర్మ - పూర్ణిమ వైదిక నిర్వహణలో గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ చేశారు. ఎవరూ ఆకలితో ఉండకూడదనే సేవా సంకల్పంతో అమావాస్య రోజున పితృ దేవతల తృప్తి కోసం చేపట్టి సమాజంలో సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానాల్లో కెల్లా ఉత్తమ దానమని, సేవా భవిష్యత్తుల్లో నిరంతరంగా ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, అర్చకులు, నిర్వాహకులకు సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ శ్రీ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు కంతం సదాశివ, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, శ్రీపతి రమేష్, మంచాల రాజలింగం, కాలనీ వాసులు కందుకూరి అశోక్, గుంటుక సాగర్, భాను కిరణ్, అల్లే వేణు, పద్మిని నర్సయ్య, స్వచ్ఛంద సేవకులు ఎలిమిల్ల మనోజ్ కుమార్, బచ్చు శ్రీనివాస్, కోటగిరి మహేష్, గరిపెల్లి శ్రీనివాస్, ఆడెపు నరేష్, అల్లాడి ప్రవీణ్, అడువాల ప్రభాకర్, సమ్మెట మల్లయ్య, వనపర్తి ఆంజనేయులు, అల్లాడి మహేష్, నార్ల ప్రకాష్, తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ , చెన్న నరహరి, తడక రాజు, చాడ శ్రీనివాస్, కూరగాయాల శేఖర్, పిన్నం శెట్టి జనార్దన్ ,మంచాల రోజా రమణి, గంప రమ, వనపర్తి రమ్య, బచ్చు రమ తదితరులు పాల్గొన్నారు.



# ఉడకబెట్టిన కాకరకాయ తింటే ...

**కూరగాయలలో మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే కూరగాయగా కాకరకాయను చెప్పొచ్చు. కాకరకాయ చేదుగా ఉన్నప్పటికీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా గొప్పగా ఉంటాయి. కాకరకాయను మనం రకరకాలుగా వండుకొని తింటాం. అయితేకాకరకాయలో ఫుల్ పోషకాలు కాకరకాయ మనకు చాలా ఎక్కువగా లభించే ఒక సాధారణమైన కూరగాయ. కానీ ఇందులో చాలా మంచి పోషకాలు ఉంటాయి.**

పీచు, విటమిన్ సి, విటమిన్ ఏ మరియు కొన్ని ఖనిజాలు పుష్కలంగా కాకరకాయలో ఉంటాయి. కాకరకాయలో రక్తంలో చక్కెరను నియంత్రించే చారంటిన్, పాలీపెప్టైడ్-పి వంటి మొక్కల సమ్మేళనాలు ఉంటాయి. ప్రతిరోజు మనం కాకరకాయను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ ముఖ్యంగా కాకరకాయను తినడం వల్ల డయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో షుగర్ కంట్రోల్ అవుతుంది. అయితే అతిగా కాకరకాయను తినడం మంచిది కాదు. ఇది కడుపులో కాస్త అసౌకర్యాన్ని కలిగించే ప్రమాదం ఉంది.రక్తంలోని చక్కెర స్థాయిలను తీవ్రంగా తగ్గించే అవకాశం ఉంటుంది. ఇక ఉడకబెట్టిన కాకరకాయను తినడం వల్ల కలిగే ప్రయోజనాల విషయానికి వస్తే ఉడకబెట్టిన కాకరకాయతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాకరకాయతో ఆరోగ్య ప్రయోజనాలు ఇవే అజీర్ణం, గ్యాస్ సమస్యల వంటివి తగ్గుతాయి. కాకరకాయను తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. కాకరకాయలో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వలన ఇవి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇది బరువు తగ్గడానికి కూడా దోహదం చేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసి చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. కనుక కాకరకాయ చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.



# ఆంథ్రోపిక్‌తో ఇన్ఫీ జట్టు.. ఐటీ షేర్ల జంప్

కృత్రిమమేధ 'ఆంథ్రోపిక్' భయాలతో గత వారం తీవ్ర అమ్మకాల ఒత్తిడికి గురైన భారత ఐటీ కంపెనీల షేర్లు.. మంగళవారం కోలుకున్నాయి. నేటి ట్రేడింగ్‌లో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ వంటి కంపెనీల షేర్లు రాణిస్తున్నాయి. దీంతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ నేడు 2శాతం మేర పెరిగింది. 'ఆంథ్రోపిక్ 'తో ఇన్ఫీ జట్టు కట్టడమే ఈ ర్యాలీకి ప్రధాన కారణంగా కన్పిస్తోంది.



అధునాతన ఏఐ ఆవిష్కరణల కోసం ఆంథ్రోపిక్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఆంథ్రోపిక్ క్లాడ్ ఏఐ మోడళ్లతో.. ఇన్ఫీ తోపజ్ ఏఐ ప్లాట్‌ఫామ్‌ను మిళితం చేసి కస్టమ్ ఏఐ ఏజెంట్లను రూపొందించనున్నారు. ఇటీవలే బెంగళూరులో ఆంథ్రోపిక్ తన తొలి కార్యాలయాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా ప్రకటన వెలువడటం టెక్ షేర్ల సెంటిమెంట్‌ను బలపర్చింది.

**ఏఐ కోడ్‌రాస్తుంటే.. మరి ఇంజినీర్ల పనేంటి..? ఆంథ్రోపిక్ ఏమందంటే..?**
ఈ ప్రకటనతో మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఇన్ఫోసిస్ షేర్లు రాణిస్తున్నాయి. మధ్యాహ్నం 12.45 గంటల సమయంలో ఎన్ఎస్ఈలో ఇన్ఫీ షేరు ధర 4.28శాతం పెరిగి రూ.1,424 వద్ద ట్రేడ్ అవుతోంది.

హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేరు ధర 2.73శాతం పెరిగి రూ.1,501 వద్ద, టీసీఎస్ షేరు ధర 1.47శాతం లాభంతో రూ.2,746 వద్ద కొనసాగుతున్నాయి.

విప్రో, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ లిమిటెడ్, ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎంఫసిస్, ఎల్‌టీఐఎం లిమిటెడ్, టెక్ మహీంద్రా వంటి కంపెనీల షేర్లు కూడా ఒక శాతానికి పైగా పెరిగాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఐటీ సంస్థల షేర్లలోనూ కొనుగోళ్లు బలంగా ఉన్నాయి.



## రుణ పత్రాల ద్వారా
# రూ.2,000 కోట్లు



వ్యాపార అభివృద్ధి కోసం ఐఐఎ?ఫఎల్ ఫైనాన్స్ నిధుల సమీకరణకు సిద్ధమైంది. ఇందులో భాగంగా రూ.2,000 కోట్ల మొత్తాన్ని నాన్ కన్వర్టబుల్ రుణ పత్రాల (ఎన్‌సీడీ) ద్వారా సమీకరించబోతోంది. ఒక్కోటి రూ.1,000 ముఖ విలువ ఉన్న ఈ రుణ పత్రాల జారీ మంగళవారం నుంచి ప్రారంభమవుతుందని కంపెనీ జోనల్ హెడ్ శ్రీకాంత్ చెప్పారు. రెండు, మూడు, ఐదేళ్ల కాలపరిమితితో జారీ చేస్తున్న ఈ రుణ పత్రాలపై ఐఐఎ?ఫఎల్ ఫైనాన్స్ 9 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. మదుపరులు ఈ వడ్డీని నెలనెలా, ఏడాదికి ఒకసారి లేదా రుణ పత్రాల కాల పరిమితి ముగిసిన తర్వాత అసలుతో కలిపి ఒకేసారి తీసుకోవచ్చని శ్రీకాంత్ చెప్పారు. రిటైల్ మదుపరులు కనీసం రూ.10,000 విలువైన పది బాండ్ల కోసం దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ ఇష్యూ వచ్చే నెల 4న ముగుస్తుంది

# లాభాలతో ముగిసిన దేశీయ సూచీలు.. ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే..

దేశీయ సూచీలు ఓ మోస్తరు లాభాలతో రోజును ముగించాయి. కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపించడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు సూచీలను ముందుకు నడిపించాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ సెక్టార్ వరుసగా లాభాలను ఆర్జిస్తోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి.

గత సెషన్ ముగింపు (83,277)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 100 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకొచ్చింది. ఆ తర్వాత రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 300 పాయింట్లకు పైగా లాభపడి లాభపడి 83,598 వద్ద ఇంట్రాడే గరిష్ఠానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 173 పాయింట్ల లాభంతో 83,450 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 42 పాయింట్ల లాభంతో 25,725 వద్ద స్థిరపడింది .



సెన్సెక్స్, నిఫ్టీలో పేటీఎమ్, డెలివరీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పీఎన్‌బీ, ఇండియన్ బ్యాంక్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి . ఎస్ఆర్ఎఫ్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, బీఎస్ఈ లిమిటెడ్, హిందుస్థాన్ జింక్, నాల్కో మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 224 పాయింట్లు ఆర్జించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 158 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.68గా ఉంది.

## పల్లెల్లో పర్యటిస్తున్న ట్రైనింగ్ ఐఏఎస్‌లు



కొల్చారం ఫిబ్రవరి 17 (నినాదం): మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని ఏకగ్రీవ గ్రామపంచాయతీ అయిన ఏటిగడ్డ మాందాపూర్ గ్రామన్ని సందర్శించి న ట్రేనింగ్ ఐఏఎస్ ఆఫీసర్లు గ్రామంలో మౌలిక వసతులు మరియు అభివృద్ధి అంశాల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏ విధంగా అందుతున్నాయి, మొదలగు అంశాల పైన అధ్యయనం చేయడానికి వచ్చిన అధికారులకు వారికి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించడమే ధ్యేయం

### కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేష్



జవహర్‌నగర్, ఫిబ్రవరి 17 (నినాదం): ప్రభుత్వ భూముల పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తున్నామని కాప్రా తాసిల్దార్ బైరెడ్డి రాజేష్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ సర్వేనెంబర్ 417, 497లలో అక్రమంగా వెలసిన కట్టడాలను తాసిల్దార్ రాజేష్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా ఊరుకునేది లేదని కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడడమే తమ ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా కేసీఆర్ జన్మదిన వేడుకలు



అల్వాల్, ఫిబ్రవరి 17 (నినాదం): అల్వాల్ సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి డివిజన్ లో టిఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్ పుట్నాల కృష్ణ మహేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

### కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 281 డివిజన్ రంగారెడ్డి నగర (గాంధీనగర్) లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు శాకీర్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో గురువులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని విద్యను సక్రమంగా నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను తెలుసుకొని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని, అదేవిధంగా పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకుడు షాకీర్ ను శ్రీశైలం గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ తో పాటు ఉపాధ్యాయ బృందం, స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వదేశీ డిజైన్, మానవ కేంద్రిత సాంకేతికతపై దృష్టి సారించాలి

### హైదరాబాద్ కలెక్టర్ హరి చందన

### గండిపేట సీబీఐటీలో జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం 'సుధీ-2026' ప్రారంభం



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 17 (నినాదం): రంగారెడ్డి జిల్లా గండిపేటలోని చైతన్య భారతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ)లో జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక ఉత్సవం "సుధీ--2026"ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆవిష్కరణలు అలాగే డిజైన్‌లు సమాజ అవసరాలను తీర్చే విధంగా ఉండాలన్నారు. సాంకేతిక పరిష్కారాలు కేవలం సిద్ధాంత పరిమితిలోనే కాకుండా, అమలు సాధ్యమైనవి, వ్యయపరంగా అందుబాటులో ఉండేలా, స్థిరత్వంతో కూడినవిగా రూపుదిద్దుకోవాలని సూచించారు. ఒక ప్రాంతంలో పనిచేసే సాంకేతికత , భౌగోళిక, సామాజిక అలాగే వనరుల పరిమితుల కారణంగా మరో ప్రాంతంలో అనువుగా ఉండకపోవచ్చని పేర్కొంటూ, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆవిష్కరణలు చేయాలని ఆమె అన్నారు. భారతీయ పరిస్థితులు, అవసరాలు అలాగే విలువలకు అనుగుణంగా రూపొందించే "స్వడిజైన్" (స్వదేశి డిజైన్) అవసరాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "డిజైన్ ఫర్ ఇండియా" భావనతో యువత ముందుకు రావాలని, స్వావలంబన మరియు సుస్థిర అభివృద్ధికి తోడ్పడే సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలని సూచించారు. తను అమలు చేసిన పునర్వినియోగ ప్లాస్టిక్ టైల్స్ తయారీ, డ్రోన్ ఆధారిత ప్రజా సేవల వంటి కార్యక్రమాలను ఉదాహరణగా పేర్కొంటూ, ఏ ఆవిష్కరణ విజయవంతం కావాలంటే భూస్థాయి పరీక్షలు, ప్రజల ఆమోదం, అనుకూలత నిరంతర కృషి అవసరమని తెలిపారు. కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై మాట్లాడుతూ, సాంకేతికత మనుషులను భర్తీ చేయదని, అయితే నిరంతర అభ్యాసం , నైపుణ్యాల మెరుగుదల అవసరమని ఆమె పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు జీవితాంతం నేర్చుకునే ధోరణిని అలవర్చుకోవాలని సూచించారు. సాంకేతిక అభివృద్ధిలో నైతిక విలువలు, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. సాంకేతికత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ఉండాలని సూచించారు. హైదరాబాద్ నగరం ఆవిష్కరణలు మరియు స్టార్టప్‌లకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నదని పేర్కొంటూ, విద్యార్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనలను వ్యాపార రూపంలో అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని ఆమె ప్రోత్సహించారు. అనంతరం "సుధీ--2026 సావనీర్ 2026--x"ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవాన్ని సమగ్రంగా, ప్రొఫెషనల్ విధానంలో నిర్వహించిన సీబీఐటీ యాజమాన్యం , అధ్యాపకులను అభినందించారు. సంస్థలోని విద్యా మౌలిక సదుపాయాలు, ప్రయోగశాల సౌకర్యాలు మరియు విద్యార్థుల ప్రతిభా ఫలితాలను పరిశీలించి, సాంకేతిక విద్యలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తున్నందుకు ప్రశంసించారు. సీబీఐటీ వంటి విద్యాసంస్థలు దేశ అభివృద్ధికి తోడ్పడే ప్రతిభావంతులైన ఇంజనీర్లను తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎ. కృష్ణయ్య , సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు , ఇన్నోమైండ్స్ డిజిటల్ అండ్ ఐపీ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్ మేదూరి , అధ్యాపకులు , వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటాల గడ్డపై ఉద్భవించిన వీరపుత్రుడు కేసీఆర్

### జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య



జవహర్ నగర్, ఫిబ్రవరి 17 (నినాదం): పోరాటాల గడ్డపై... ఉద్భవించిన వీర పుత్రుడు మన కెసిఆర్ యేనని, గరీబోళ్ల గుండెల్లో చిరస్థాయిగా మాజీ సీఎం కేసీఆర్ నిలుస్తారని కరువు నేలను హరిత తెలంగాణ గా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో తెలంగాణ జాతిపిత మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం అంగరంగ వైభవంగా కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ. పోరాటాల గడ్డపై ఉద్యమించిన ఉద్యమ యోధుడు స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని ధీరుడు తెలంగాణ రాష్ట్ర తలరాతను మార్చిన నాయకుడు సబ్బండ వర్గాలను అక్కున చేర్చుకొని ఆదరించిన జననేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి నడిపించిన మహానేత మన తెలంగాణ జాతిపిత కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన దూర దృష్టి గల ఏకైక నాయకుడని కేసీఆర్ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సేవలు అందించిన జననాయకుడు అన్నారు. కేసీఆర్ బంగారు తెలంగాణ సాధనలో అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. రైతులు పేద బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు అన్నారు. తెలంగాణకు గర్వకారణమైన కేసీఆర్ నాయకత్వం చిరకాలంగా వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను చురగొన్నదని త్వరలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం మేనని పార్టీ కార్యకర్తలు అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంగీత రాజశేఖర్, వల్లపు రవి, మేడ్చల్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరెడ్డి ,అహ్మద్ పాషా, మహేష్, వెంకటేష్ గౌడ్, సోమయ్య గౌడ్ ,ఎల్ల స్వామి, సిద్ధులు, బి ఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకట్ నరసయ్య, పరుశురాం, నరసింహ యాదవ్, మహేందర్ యాదవ్, సాయి, సతీష్, కృష్ణ, మంజుల, కేతమ్మ, కొండల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండిమైసమ్మలోని బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కెసిఆర్ 72వ పుట్టినరోజుకు సూచికగా ఏర్పాటు చేసిన 72 కిలోల కేక్ ను కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎటువంటి అభివృద్ధికి నోచుకోక అన్ని రంగాలలో వెనుకబడిపోయి, వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని, తెలంగాణ సమాజాన్ని మలిదశ ఉద్యమంలో తన ప్రసంగాలతో రాష్ట్ర ప్రాముఖ్యతను మేల్కొలిపిన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో దేశంలోనే అగ్ర పథాన నిలిపిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం కెసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కాప్రా, ఫిబ్రవరి 17 (నినాదం) : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని నోమా సర్కిల్ సమీపంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటారు. నాచారంలో నిర్వహించిన కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ గౌడ్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, రాష్ట్ర ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకుని హెచ్ బి కాలనీ డివిజన్ ఫేజ్-2 గ్రౌండ్ లో కేకు కట్టింగ్ చేసి సంబరాలు చేసుకున్న మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, మల్లేష్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, శివాజీ, శేఖర్ గౌడ్, వసంతరావు, మహేష్, మోహన్, శశరాజ్, బాల్ నర్సింహా, దేవేందర్ కుమార్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, రాజ్ కుమార్, కుమార్, జయపాల్ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు భాగ్యమ్మ, జ్యోతి, రత్నమాల, లక్ష్మీ , భూలక్ష్మీ, సంతోష, శోభ, శారద, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



అల్వాల్, ఫిబ్రవరి 17 (నినాదం): తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ (కేసీఆర్) పుట్టినరోజు సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహానేత కేసీఆర్ బంగారు తెలంగాణ నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసి అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారని కొనియాడారు. తెలంగాణ జాతిపితగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్స్, పండ్ల పంపిణీ, ఉచిత కంటిదంత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, లేబర్ కార్డు నమోదు, వివిధ సంక్షేమ పథకాల నమోదు కార్యక్రమాలు నిర్వహించారు.అల్వాల్ మీసేవ సెంటర్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.తుర్కపల్లి ఆర్‌యూబి వద్ద కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, జెఎసి వెంకన్న, శ్రీధర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, డోలి రమేష్, చిన్న యాదవ్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.మల్కాజ్‌గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, స్థానిక కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రేయన్ష్ వర్ధన్ రెడ్డికి క్రికెట్ కిట్ అందజేత



కాప్రా, ఫిబ్రవరి 17 (నినాదం): కాప్రా సర్కిల్ పరిధిలోని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కి చెందిన యువ క్రీడాకారుడు ప్రేయన్ష్ వర్ధన్ రెడ్డికి క్రికెట్ రంగంలో మరింత ప్రోత్సాహం అందించేలా నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వంజరీ ప్రవీణ్ కరిపే ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బండారి లక్ష్మారెడ్డి క్రీడాకారుడికి స్వయంగా క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుకు రావడం అభినందనీయమని క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా బలంగా ఎదగవచ్చని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై "ప్రతి మంగళవారం" వార్డు సభ

### కౌన్సిలర్ తునికి సురేష్



దుబ్బాక, ఫిబ్రవరి 17 (నినాదం): దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ప్రజల సమస్యలు నా సమస్యగా తీర్చుకొని పరిష్కరిస్తానని, ప్రతి మంగళవారం వార్డు సభ నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్ అన్నారు. మంగళవారం వార్డులోని పలు సమస్యలను దగ్గరుండి పరిష్కారం కోసం కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల ద్యేయంగా వ్యక్తినని, 14వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రతి మంగళవారం ప్రతి వార్డు మార్చుగా తిరుగుతూ వార్డ్ లో ఉన్న సమస్యలను పరిష్కారమే ద్వేయంగా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వార్డు ప్రజలు నమ్మకంతో తనకు ఓటు వేసి వారికి తలవంచి నమస్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. మీ సమస్యని నా ఇంటి... పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నమ్మకం కొద్ది ఓటు వేసి గెలిపించిన వారి సమస్య తీర్చడమే ద్వేయంగా పనిచేస్తానన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం

### 3వ వార్డు బిజెపి కౌన్సిలర్ గంభీర్‌పూర్ కనకరాజు



దుబ్బాక, ఫిబ్రవరి 17 (నినాదం): దుబ్బాక మున్సిపాలిటీ చెల్లాపూర్ 3వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యాని సేవ చేసే భాగ్యం కల్పించిన వార్డు లోని ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని పేరుపేరునా భారతీయ జనతా పార్టీ వార్డ్ కౌన్సిలర్ గంభీర్ పూర్ కనకరాజు ధన్యవాదాలు తెలిపారు. వార్డుల నెలకొన్న సమస్యల్లో భాగంగా బోరు మోటర్ స్టార్టర్ పూర్తిగా కాలిపోవడంతో వాటి స్థానంలో మున్సిపల్ సిబ్బంది సహాయంతో నూతన బోరు పంపు, స్టార్టర్ ను ఏర్పాటుచేసి సమస్య తీర్చినట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తానని నన్ను ఆదరించి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఓటరు కు శిరస్సు వంచి నమస్కరిస్తూ ధన్యవాదాలు తెలిపారు 3వ వార్డులో ఏ సమస్య ఉన్న తనకు తెలిపిన వెంటనే పరిష్కరించి పనిచేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ

### పాల్గొన్న బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు



దుబ్బాక, ఫిబ్రవరి 17( నినాదం): తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) దినాన్ని పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి లోదుబ్బాక ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల నుసారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధకుడు కేసీఆర్

### బిఆర్ఎస్ పార్టీ బొంరాస్‌పేట్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి

### ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కొడంగల్, ఫిబ్రవరి 17(నినాదం): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.టపాకాయలు కాల్చి, జై కేసిఆర్,జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా స్వరాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన పోరాట పటిమను, వచ్చిన తెలంగాణ లో తొలి ముఖ్యమంత్రి గా పదేళ్ల పాలనలో చేసిన ప్రజా సంక్షేమాన్ని,పాలన సామర్థ్యాన్ని గుర్తుకు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు గుండుగారి తిరుపతయ్య, సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,బండ శ్రీనివాస్,మల్లేష్ గౌడ్,రవి గౌడ్, శ్రావణ్ గౌడ్,బాల్ రెడ్డి,శామలయ్య గౌడ్,మాసాని వెంకటయ్య, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్‌కు పారిశుద్ధ్య కార్మికుల సన్మానం



అల్వాల్, ఫిబ్రవరి 17 (నినాదం): మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పది సంవత్సరాలు అల్వాల్ కార్పొరేటర్ గా డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచిన నేతగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డికి అల్వాల్ పారిశుద్ధ కార్మికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కృతజ్ఞత భావంగా ఆమెను పారిశుద్ధ కార్మికులు

## కొలను హనుమంత రెడ్డికి

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నేతలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాల అందించి వివాహ వార్షికోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# జమ్మికుంటలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం)**

మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ సాధకుడు కెసిఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సూచనతో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆదేశాల మేరకు టిఆర్ఎస్ కౌన్సిలర్లు కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఈ సందర్భంగా కోరారు. తెలంగాణను అభివృద్ధి చేసింది టిఆర్ఎస్ పార్టీ అని అలాంటి పార్టీని స్థాపించి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దేశ నలుమూలల చాటిన గొప్ప నేత కెసిఆర్ అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గారి మరియు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) గారు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ గారి 72వ జన్మదిన వేడుకలు నూతనంగా ఎన్నికైన జమ్మికుంట మున్సిపల్ BRS పార్టీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫెరోజ్, చింతల శ్రీనివాస్, కోలుగురి సురేష్, మంద రాధ,పోలు దివ్య, పోల్నేని అజయ్, మైస శిరీష, బచ్చు మాధవి శివశంకర్, పోల్నేని శిల్ప,పొనగంటి రామ్మూర్తి, డాక్టర్ సురంజన్ మొలుగు ప్రణీత, చుంచు రమాదేవి, వార్డు అధ్యక్షులు నాయకులు పురేళ్ళ రాము, బిట్ల శ్రీనివాస్, బిట్ల తిరుపతి, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు...**
**మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్...**

బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ దిలీప్. మంగళవారం ఆయన ఫోన్ లో నినాదంతో మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోరాట వీరుడు కేసీఆర్ అని కొనియాడారు. తాను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తర్వాత కేసీఆర్ పుట్టినరోజు రావడం సంతోషంగా ఉందని తాను అందుబాటులో లేని కారణంగా తన ఆదేశాల మేరకు మున్సిపల్ టిఆర్ఎస్ కౌన్సిలర్లు కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు.

# కంచుకోట కూల్చిన లక్ష్మణ దండు

## రాష్ట్ర రాజకీయాల్లో అడ్లూరి పై చర్చ

**ధర్మపురి ఫిబ్రవరి 17( నినాదం )**

నాడు తెలంగాణ ఆవిర్భావ పోరాట సమయం నుంచి బీఆర్ఎస్ కంచుకోటగా అభివర్ణించబడ్డ ధర్మపురి నేడు“లక్ష్మణ“ దండు గెలుపుతో కంచు కోటబీటలు వారడమే కాక ప్రతిపక్ష ప్రత్యర్థులకు చెక్‌మేట్ పెట్టింది. మంత్రి అడ్లూరి నాయకత్వంలో లక్ష్మణదండు ఏకమై మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులను కైవసం చేసుకోవడం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో మంత్రి “అడ్లూరి లక్ష్మణ్ “పై సరికొత్త చర్చ మొదలైంది. అటు హైకమాండ్తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత నమ్మకంగా ఉండే మంత్రి లక్ష్మణ్ కుమార్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారనే చెప్పాలి. నాటి బీఆర్ఎస్ కోట... నేడు కాంగ్రెస్ విశ్వాస కోట గా రూపాంతరం చెందింది. ఈ విజయానికి ప్రధాన కారకుడిగా నిలిచిన రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగుతోంది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నుంచి రాజకీయ విశ్లేషకుల వరకు అందరూ ఈ విజయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ధర్మపురిలో చోటుచేసుకున్న రాజకీయ మార్పును గమనిస్తున్నారు. గతంలో ప్రత్యర్థి పార్టీలకు కంచుకోటగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు లభించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర పరిణామంగా భావిస్తున్నారు.

**ప్రజల విశ్వాసానికి పట్టాభిషేకం**

ఈ విజయాన్ని కేవలం ఎన్నికల ఫలితంగా మాత్రమే కాకుండా, ప్రజల విశ్వాసానికి లభించిన గౌరవంగా స్థానిక నాయకత్వం భావిస్తోంది. ధర్మపురి మున్సిపల్ ఎన్నికల తీర్పు రాష్ట్ర రాజకీయాలకు ఒక స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకం పెరిగినదనే సందేశం ఈ ఫలితాల ద్వారా వెలువడిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, రాష్ట్రంలోని మరికొన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలతో పాటు ధర్మపురి ఫలితాలు ప్రత్యేక ప్రాధాన్యతను సంపాదించాయి.

**బీఆర్ఎస్ కంచుకోటలో కాంగ్రెస్ విజయం**

నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏర్పడిన ధర్మపురి నియోజకవర్గం చాలా కాలం పాటు బీఆర్ఎస్‌కు బలమైన కేంద్రంగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ పునరాగమనం చేస్తుందని అప్పట్లో చాలా మంది ఊహించలేదు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చోటుచేసుకున్న మార్పు ఈ ప్రాంత రాజకీయ దిశనే మార్చేసింది.



ఎమ్మెల్యేగా విజయం సాధించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజలతో నేరుగా మమేకమవుతూ, స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం ద్వారా తన స్థానాన్ని బలపరచుకున్నారు. పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు గణనీయమైన విజయాలు సాధించడం ఈ మార్పుకు సంకేతంగా నిలిచింది.



**గ్రామాల నుంచి మున్సిపాలిటీ వరకు ఆధిపత్యం**

నియోజకవర్గంలోని 149 గ్రామ పంచాయతీలలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు విజయం సాధించగా, ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ పార్టీ సంపూర్ణ విజయం సాధించడం రాజకీయంగా కీలక మలుపుగా భావిస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఒకే దిశలో ప్రజాభిప్రాయం ఉండటం గమనార్హంగా మారింది.

**సాధారణ నాయకుడి నుంచి మంత్రిగా ఎదుగుదల**

విద్యార్థి నాయకత్వంతో రాజకీయాల్లోకి ప్రవేశించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజకీయ ప్రస్థానం క్రమంగా ఎదుగుతూ వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం జిల్లా స్థాయి నాయకత్వం వరకు చేరి, చివరికి అసెంబ్లీకి ప్రవేశించి మంత్రి పదవిని అందుకోవడం రాజకీయంగా ప్రేరణాత్మక ఉదాహరణగా భావిస్తున్నారు.
రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ పట్టుదల కోల్పోకుండా ముందుకు సాగిన ఆయనకు చివరకు ప్రజల మద్దతు లభించింది.

**అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాలు**

నియోజకవర్గ అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుపై కూడా మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యాసంస్థల ఏర్పాటు, రవాణా సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలపై చర్యలు ప్రారంభమయ్యాయని చెబుతున్నారు.
రాబోయే పుష్కరాల దృష్ట్యా ధర్మపురి పట్టణాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందుతున్నాయని సమాచారం.

**రాజకీయాల్లో కొత్త చర్చ**

ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీశాయి. ఒకప్పుడు ప్రత్యర్థి పార్టీల బలమైన ప్రాంతంగా ఉన్న ప్రాంతం ఇప్పుడు కాంగ్రెస్‌కు బలమైన కేంద్రంగా మారడం రాజకీయంగా విశేష పరిణామంగా భావిస్తున్నారు. ఈ విజయంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ముందు ఈ విజయాల ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై ఎలా ఉండబోతుందన్నది ఆసక్తిగా మారింది.

# మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

**బుగ్గారం, ఫిబ్రవరి 17 (నినాదం)**



జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీ కి నూతనంగా ఎన్నికైన వేముల నాగలక్ష్మి రాజును మంగళవారం నాడు సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్ఈ కార్యక్రమంలో సర్పంచులు,పంచిత ధర్మరాజు,నీలం నందిని సంతోష్,గట్టు శారద గంగారాం,మాజీ సర్పంచులు తాండ్ర అశోక్ రావు,జక్కుల శ్రీనివాస్,బండారి మహేష్,రెంటం శ్రీధర్,మామిడాల శ్రీను ,శ్రీకాంత్ తదితరులు చైర్మన్ ను సన్మానించిన వారిలో వున్నారు

# హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

## పట్టణ అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తాం
## బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్

**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం)**

హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన రొంటాల సుహాసిని నీ ఘనంగా సన్మానించిన బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు.హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎన్నికైన రోంటాల సుహాసిని మనోజ్ కు శుభాకాంక్షలు తెలియజేసి ఘన సన్మానం చేసిన బీసీ నాయకులు.
తెలంగాణ రాష్ట్రంలో హుజురాబాద్ ను అన్ని విధాల అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే హుజురాబాద్ మునిసిపాలిటీని నెంబర్ వన్ స్థానాన్ని ఉంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, హుజురాబాద్ కాంసెన్సీ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, మండల అధ్యక్షులు నడిగోటి రమేష్, మమునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్తూరి జీవన్ కుమార్, జేఏసీ జిల్లా అధ్యక్షులు చిట్యాల భాను, ములుగు సతీష్ కందుకూరి భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# బుకింగ్ యాప్ వాడకం రాని రైతులు ఎరువుల డీలర్ వద్ద తీసుకోవచ్చు

## మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్

**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం)**

ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లో యూరియా కొనుగోలు చేయడంరాని రైతు అందుబాటులోని ఎరువుల డీలర్ వద్ద కూడా నమోదు ప్రక్రియను తెలుసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని, వారి పట్టా పాస్బుక్ కు లింక్ ఉన్న మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి, రైతు సాగు చేస్తున్న పంటను నమోదు చేసి బస్తాలను బుకింగ్ చేసుకోగలరని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు యాప్ ఓపెన్ అవుతుందని మండలానికి వచ్చిన యూరియా బస్తాలను ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు సాయంత్రం 4 గంటలకు మాత్రమే యాప్ లో నమోదు చేయాలని డీలర్ల కు ఆదేశించడం జరిగిందని తెలిపారు. తద్వారా రైతులు రోజంతా యాప్ లో బస్తాల కొరకు వేచి ఉండవలసిన అవసరం ఉండదని తెలిపారు. కౌలు రైతులు తమ మొబైల్ నుండే వారు సాగుచేస్తున్న కౌలు భూమిని యాప్ లో తమ పేరుపై నమోదు చేసుకొని బస్తాలను బుకింగ్ చేసుకొనవచ్చును. పట్టాదారు మరణించిన సందర్భంలో అట్టి భూమి సాగుదారులు వారి పేరుపై యాప్ నందు నమోదు చేసుకొని బస్తాలను బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. పంట సాగు విస్తీర్ణం బట్టి మాత్రమే యూరియా బస్తాలను ఇవ్వడం జరుగుతుందని, ఈ పంటకాలంలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన బస్తాలను లెక్కించి, అర్హత కలిగిన మిగిలిన బస్తాలను రైతుకు అందించడం జరుగుతుందని తెలిపారు.రైతు కచ్చితంగా తను సాగు చేసిన పంటను మాత్రమే యాప్ నందు నమోదు చేయాలని, వరి పంటకు 2.5 బస్తాలు, మొక్కజొన్నకు 3 బస్తాలు పంటకాలానికి ఇవ్వబడతాయి అని తెలిపారు. యాప్ లాగిన్ సమస్య ఎదురైతే ఎరువుల డీలర్ ను కానీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని కానీ సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు.

# జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన జమ్మికుంట విద్యార్థులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం)**





జేఈఈ మెయిన్స్ తాజా ఫలితాలలో జమ్మికుంటకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉడుగుల సంపత్ కుమార్తె ఉడుగుల హర్షిత 99.43 శాతం, పట్టణానికి చెందిన రైతు కుమారుడు గొడిశాల అక్రాంత్ 99.78 శాతం సాధించి రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు దక్కించుకున్నారు. మారుమూల ప్రాంతం నుంచి ఆల్ ఇండియా స్థాయిలో ప్రతిభ చాటడం విశేషంగా నిలిచింది. విద్యార్థుల విజయంపై విద్యాభిమానులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

**కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి...**
**ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊడుగుల సురేష్**

జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన జమ్మికుంట విద్యార్థులను అభినందించిన పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉడుగుల సురేష్ అభినందించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఫలితాలు ఇలాగే ఉంటాయని మెయిన్స్ లో సత్తా చాటిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల కు తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని వారిలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారికి అండగా నిలవాలని డాక్టర్ సురేష్ తెలిపారు.

# రైతు కుటుంబానికి అండగా రైతు స్వరాజ్ వేదిక



**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం)**

ఇల్లందకుంట గ్రామానికి చెందిన కౌలు రైతు కనుమల్ల పోశెట్టి 2023లో అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కుటుంబాన్ని రైతు స్వరాజ్ వేదిక తరపున పరామర్శించి రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ సంస్థ ద్వారా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు బర్రెను కొనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు స్వరాజ్ వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి ముక్క ఐలయ్య మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే తగిన ఆదాయం రాక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక కలత చెంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 194 జీవోల ద్వారా రైతు ఆత్మహత్య కుటుంబాలకు ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి అర్హులైన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# మర్యాదపూర్వకంగా మేయర్, డిప్యూటీ మేయర్‌ను కలిసిన టీఎన్జీవోల సంఘం



**కరీంనగర్, ఫిబ్రవరి 17(నినాదం)**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కోలగాని శ్రీనివాసు, డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన యాదగిరి సునీల్ రావును టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారిద్దరికీ శాలువా, పూలబుకే అందజేసి సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిపాలనలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరడం జరిగింది. రాబోయే రోజుల్లో వారు మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మేయర్, డిప్యూటీ మేయర్ కు టీఎన్జీవోల సంఘం 2026 డైరీ ని కూడా అందజేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్షణ్ రావు రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి రాగి శ్రీనివాస్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తావిక్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ నాయకులు శ్రీనివాస్ అశోక్ ముత్తయ్య మల్క రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# నాడు చెప్పిండు... నేడు అయ్యిండు...

## నిబద్ధత గల నాయకుడు మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్...
## నేనే చైర్మన్ అంటూ ప్రచారం లోనే ప్రకటన...

**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం)**

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) తాను ప్రచారం చేస్తున్నప్పుడే ఫిబ్రవరి 16న చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేస్తానని ఇంటింటా ప్రచారంలో తెలిపారు. ఎంతో కమిట్ మెంట్ తో నిబద్ధత గల నాయకుడిగా ముందే 23 వ వార్డు ప్రజలకు గడప గడప కు ప్రచారానికి తిరుగుతూ ఈనెల 16న మీ ఆశీస్సులతో మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తానని తెలుపుతూ ప్రచారం నిర్వహించారు. తాను ప్రచారం నిర్వహించేటప్పటికి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు. కానీ ఏ ధైర్యంతో చెప్పాడో తెలియదు కానీ తాను గెలిస్తే మున్సిపల్ చైర్మన్ అవుతానని మీరు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. జమ్మికుంట పట్టణ ప్రజలు ఊహించిన విధంగానే దిలీప్ ఈనెల 16న మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు.

**అభివృద్ధి సంక్షేమమే**
**ఆయన గెలుపునకు పునాది**

మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన ప్రశాంత్ కుమార్ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తారని వార్డు ప్రజలకు విషయంలో అండగా ఉంటారని విశ్వసించిన 23వ వార్డు ప్రజలు ఆయనను గెలిపించారు.



ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ 23 వ వార్డు ప్రజలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఎవరికి కష్టమొచ్చిన అందుబాటులో ఉంటానని ప్రచారంలో చెప్పుకుంటూ వచ్చిన దిలీప్ తాను మున్సిపాలిటీలో చేసే ప్రతి కార్యక్రమం మున్సిపల్ పరిధిలో ఉండే ప్రతి ఇంటికి చేరేలా ప్రణాళిక రూపొందించుకొని ముందుకు పోతానని ప్రచారంలో తెలిపారు. మున్సిపాలిటీలో తీసుకునే ఏ నిర్ణయమైనా జమ్మికుంట పట్టణ ప్రజలందరికీ తెలిసే విధంగా తన కార్యాచరణ ఉంటుందని ఎవరికి భయపడకుండా నిష్పక్షపాతంగా ప్రజా పాలన కొనసాగిస్తానని ప్రచారం చేసిన దిలీప్ గెలుపొందిన తర్వాత కూడా అదే విధంగా పనిచేస్తారని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.




# ఐఐటి, జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అల్ఫోర్స్ ప్రభంజనం

## ఐఐటి, జేఈఈ మెయిన్స్ 2026 మొదటి విడత పరీక్ష ఫలితాలలో
## అల్ఫోర్స్‌కు ర్యాంకుల పంట: అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్, ఫిబ్రవరి 17(నినాదం)**

ఐఐటి– జేఈఈ (మెయిన్) 2026 మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం రోజున విడుదల చేయబడ్డాయని అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు. టెక్నో స్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆల్ ఫోర్స్ చైర్మన్ మాట్లాడుతూ, ఐఐటి– జేఈఈ ( మెయిన్) – 2026 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో జాతీయస్థాయిలో అత్యద్భుత పర్సంటెజ్ సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. సిహెచ్. లక్ష్మీ హాసిని 99.94 పర్సంటెజ్ లో అగ్రస్థానంలో నిలువగా వి. శ్రేయాన్ రెడ్డి 99.83, కె.ధనుష్ 99.82, పటేల్ అక్షయ 99.74, బి.లిఖిత్ సాయి 99.6, ఏ. సత్య వర్ధన్ 99.6. జి.ఆశిష్ రెడ్డి 99.53, ఎన్. రత్న ప్రకాష్ 99.38, బి.శ్రీహాన్ 99.27 యు.అభినవ్ చౌదరి 99.25, ఎల్.ప్రణయ్నా రెడ్డి 99.13, వి.సుహాని 99.111 సాధించారు.
99 పర్సంటెజ్ ఆపై 12 మంది విద్యార్థులు సాధించారని 90 పర్సంటెజ్ ఆపై 113 మంది విద్యార్థులు సాధించడం విశేషం,రెండవ విడత ఫలితాలలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగింది.అన్నారు. రాబోయే ఐఐటీ (అడ్వాన్స్), నీట్, ఎంసెట్ లో కూడ మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను. ఐఐటి – జేఈఈ (మెయిన్) ఫలితాలలో అద్భుత పర్సెంటెజ్ సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను మనస్ఫూర్తిగా అభినందిస్తూన్నానని, ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సీల్డ్ టెండర్ ప్రకటన

## కొబ్బరి కాయలు పూజ సామాగ్రి విక్రయానికి బహిరంగవేలం...
## శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం)**



అపరభద్రగా పేరుపొందిన ఇల్లందకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయల అమ్మకం, పూజసామాగ్రి కొబ్బరి ముక్కలు పోగు చేయుటకు సీల్డ్ టెండర్ నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 18న బుధవారం ఉదయం 10 గంటలకు దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించే సీల్డ్ టెండర్ ప్రక్రియకు ఆధార్ కార్డ్, 100రూపాయల బాండ్ పేపర్ తో హాజరుకావాలని సూచించారు. టెండర్ కాలపరిమితి ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దేవస్థానం ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ఈ టెండర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనికీ లైసెన్స్ కొరకు ధరావత్ రెండు లక్షల రూపాయలు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుటకు ధరవత్తు లక్ష రూపాయలుగా నిర్ణయించడం అయినదని రామారావు అన్నారు.

# నల్లగొండను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 17(నినాదం):** నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా కేంద్రానికి గుండెకాయలా ఉన్న ప్రకాశం బజార్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.మంగళవారం ఉదయం 4 గంటల నుండే ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లతీఫ్ సాబ్ గుట్ట, ప్రకాశం బజార్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ప్రకాశం బజార్లో ఫుట్ పాత్ పై చిరు వ్యాపారులు , పూలు ,పండ్లు వ్యాపారాలు చేసుకునేవారు డివైడర్ మధ్యలో వాటిని ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలు సంభవిస్తున్నాయని చాలా రోజుల నుండి ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే డివైడర్లను తొలగించి అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునే సుమారు 60 నుండి 70 మంది పూలు, పండ్లు, ఇతర చిరు వ్యాపారుల దుకాణాలన్నింటిని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలోకి తరలించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు అనువైన స్థలం ఉందని, అంతేకాక పార్కింగ్ కి ఇబ్బంది లేదని, ప్రస్తుతం ప్రకాశం బజార్లో 60 నుండి 70 మంది చిరు వ్యాపారులు ఫుట్పాత్ పై వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, అలాంటి వారందరిని గుర్తించి వారికి పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలో వారి షాపు పరిమాణాలను బట్టి 50, 70, 100 గజాల స్థలాలను కేటాయిస్తామని మంత్రి తెలిపారు. పాత కలెక్టర్ కార్యాలయం స్థలంలో ప్రస్తుతం ఉన్న డీసీఎం పార్కింగ్ ను దేవరకొండ రోడ్ లోని హౌసింగ్ బోర్డ్ స్థలంలోకి తక్షణమే మార్చాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రకాశం బజార్ లోని డివైడర్లను జెసిబి లో సహాయంతో అప్పటికప్పుడే తొలగించే చర్యలను చేపట్టారు. సాయంత్రంలోగా డివైడర్ తొలగింపును పూర్తి చేయాలని, అదేవిధంగా పాత కలెక్టరేట్ స్థలంలో సీసీ వేయించి మార్కింగ్, లైనింగ్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రకాశం బజార్లో భూగర్భ ఎలక్ట్రిసిటీ తో పాటు, సిసి రోడ్డు కొత్తగా వేయిస్తామని, ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రద్దీ లేకుండా ఉంటుందని అన్నారు. గులాం ఖాదర్ పండ్ల వ్యాపారి నుండి మంత్రి అప్పటికప్పుడే 30 వేల రూపాయలు చెల్లించి పండ్లను కొనుగోలు చేసి అందరికీ పంపిణీ చేశారు.

ప్రకాశం బజార్లో సుమారు రోజు 10,000 మంది వ్యాపారం నిమిత్తం సందర్శిస్తుంటారని, గతంలో చిన్న వ్యాపారాలు, షాపులు ఉండేవని, ఎలాంటి రద్దీ ఉండేది కాదని జనాభా పెరగడం, వ్యాపారాలు పెరగడం వల్ల ప్రస్తుతం విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ తో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని డివైడర్ తొలగింపు, పూలు, పండ్ల వ్యాపారాలు, చిరు వ్యాపారులను పాత కలెక్టరేట్ కార్యాలయం స్థలంలోకి తరలించాలని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. పేదవారికి ఎప్పుడు తాను సహాయం చేస్తానని, పేదల పక్షాన ఉంటానని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, ట్రాన్స్కో, మున్సిపల్, తదితర అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం

## తహసీల్దార్ రమేష్




**నర్సంపేట ఫిబ్రవరి17 ( నినాదం ) :** బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వరంగల్ జిల్లా ఖానాపురం మండల తహశీల్దార్ నంగునూరి రమేష్ అన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్ జీఓ సంయుక్త అద్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని తహశీల్దార్ రమేష్ ఎంపీడీఓ అద్వైత జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు (18 ఏళ్లలోపు) పిల్లల హక్కులను కాలరాస్తూ, వారి శారీరక, మానసిక వికాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. ఇవి చిన్న వయసులోనే గర్భధారణ, మాతృ/శిశు మరణాలు, విద్యకు ఆటంకం, పేదరికం, మరియు గృహ హింస వంటి తీవ్రమైన నష్టాలకు దారితీస్తాయి. ఇది చట్టరీత్యా నేరం , 2 ఏళ్ల వరకు కఠిన కారాగార శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.బాల్య వివాహాల వల్ల కలిగే టీనేజ్ గర్భధారణ వల్ల తల్లీబిడ్డల్లో పోషకాహార లోపం, రక్తహీనత, మరియు ప్రసవ సమయంలో మరణాలు సంభవించే ప్రమాదం చాలా ఎక్కువ. బాలికలు చదువుకు దూరమై, చిన్న వయసులోనే ఇంటి బాధ్యతలు మోయాల్సి రావడం వల్ల స్వతంత్రంగా ఎదగలేకపోతారు.మానసిక ఒత్తిడి, బాల్య వివాహం వల్ల బాలికలు శారీరక, లైంగిక, మరియు మానసిక హింసకు, అలాగే కుటుంబంలో దోపిడీకి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. బాలికల పుట్టిన తేదీలను మార్చి వివాహాలు చేస్తే సమాచారం అందించాలి అన్నారు. ఈ కార్యక్రమలో ఎస్ ఐ రఘుపతి షేర్ ఎన్ జీఓ డిస్ట్రిక్ట్ కో - ఆర్డినేటర్ టి.శిరీష,ప్రభాకర్, ప్రశాంతి, కల్పన, గాయత్రి పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు పెంచేందుకు వైద్యాధికారులు అవగాహన కల్పించాలి

## కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 17(నినాదం):** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, పర్వతగిరి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య ఉప కేంద్రంలోని రిజిస్టర్లను, మందుల స్టాక్, స్టోర్, మరుగుదొడ్లు, పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో అన్ని రికార్డులను సరిగా నిర్వహించాలని, మందుల స్టాక్ రిజిస్టర్ ను అప్డేట్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు ప్రతినెల నిర్వహించే పరీక్షలను సక్రమంగా నిర్వహించి ప్రసవ సమయానికి ప్రసవం జరిగేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలోని మరుగుదొడ్లు తనిఖీ చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ను పరిశీలించిన సందర్భంగా ఆయా మందుల వివరాలను, వాటి అందుబాటును, అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , డాక్టర్ కృష్ణవేణి,జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మెడికల్ అధికారి రామకృష్ణ, ఎం ఎల్ హెచ్ పి ఊర్మిల, ప్రియదర్శిని, ఆశ, ఏఎన్ఎంలు, తదితరులు ఉన్నారు.

### అయ్యప్ప సన్నిధిలో మహా మృత్యుంజయ హోమం



**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అమావాస్య సందర్భంగా మహా మృత్యుంజయ హోమం ఘనంగా నిర్వహించారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమస్త ప్రజల అపమృత్యు భయ దోషాలు తొలగి, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా జరిగింది.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్దాం

## కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 17(నినాదం):** ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించేందుకు పాలనలో మంచి దక్షతను సంపాదించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రొబేషనరీ గ్రూప్ -1 అధికారులకు సూచించారు. మంగళవారం సుమారు 54 మంది ప్రొబేషనరీ గ్రూప్ -1 అధికారులు శిక్షణలో భాగంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో మంగళ బుధ రెండు రోజులపాటు శిక్షణ పొందే నిమిత్తం జిల్లాకు రావడం జరిగింది.ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వారితో సమావేశమైన జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా వివరాలను, తెలియజేశారు. తెలంగాణ లోనే నల్గొండ జిల్లా అతిపెద్ద జిల్లా అని, 566 రెవెన్యూ గ్రామాలు, 869 గ్రామపంచాయతీలు ఉన్నాయని, 2011 జనాభా లెక్కల ప్రకారం 16 లక్షల 18 వేల జనాభా ఉందని, 61% అక్షరాస్యత ఉన్న జిల్లాలో సుమారు 77% ప్రజలు వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారని, జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంతాలు, నాగర్జున సాగర్ ప్రాజెక్టు కింది కమాండ్ ఏరియాలో ఉండే మిర్యాలగూడ, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలు ఉన్నాయని, మారుమూల గిరిజన ప్రాంతాలలో కమ్యూనికేషన్ సదుపాయాలు కొన్ని గ్రామాలలో ఉన్నాయని తెలిపారు. గ్రూప్ -1 శిక్షణ అధికారులు వారి శిక్షణలో భాగంగా గ్రామాలకు వెళ్లి అధ్యయనం చేసిన అనంతరం ముఖ్యమైన పారామీటర్స్ పై నివేదిక తయారు చేసుకోవాలని, ఇది భవిష్యత్తు పరిపాలనలోఎంతోఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో అమలు చేస్తున్న అనేక పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని, అంతేకాక కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా కొన్ని పథకాలు అమలు అవుతున్నాయని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలు, ఉపాధి హామీతో మొదలుకొని, పెన్షన్లు అన్ని పథకాల కింద లబ్ధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ కి జమ చేయడం జరుగుతున్నదని, సన్న దాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ఇస్తున్నదని, అన్ని పథకాలలో మధ్య దళారీ వ్యవస్థ లేదని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి వంటి ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వీటన్నిటిపై అధ్యయనం చేసి భవిష్యత్తులో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేయాలని ప్రొబేషనరీ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ శిక్షణ భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగపడు తుందని, అందువల్ల ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కాగా 54 మంది శిక్షణ గ్రూపు-1 అధికారులు మంగళ బుధ రెండు రోజులపాటు జిల్లాలోని కొండమల్లేపల్లి మండలం చెన్నమనేనిపల్లి, పీఏ పల్లి మండలం ఆర్ఆర్ గూడెం, చింతపల్లి మండలంలోని గొల్లపల్లి, దేవరకొండ మండలం మైనంపల్లి, తూర్పుపల్లి, వేములపల్లి మండలం శెట్టి పాలెం, లక్ష్మీదేవి గూడెం, మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్, యాద్గార్ పల్లిలలో సందర్శించి గ్రామీణ ప్రాంతంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గ్రామీణ జీవన విధానాన్ని అధ్యయనం చేయనున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఎం సి హెచ్ ఆర్ డి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మహాముత్తారం, ఫిబ్రవరి 17(నినాదం):** తెలంగాణ జాతిపిత రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను మహాముత్తారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మంథని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మహాముత్తారం సెంటర్లో కేక్ కట్ చేసిన అనంతరం ప్రభుత్వ హాస్పటల్లో పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అస్తిత్వ శిఖరం, స్వరాష్ట్ర సాధకుడు ఉద్యమ కెరటమై ఎగసి, పరిపాలనలో మేటిగా నిలిచి తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఢిల్లీ కోటపై ఎగరేసిన ధీశాలి కేసీఆర్ అని నాయకులు కొనియాడారు. ఈ వేడుకల్లో మండల నాయకులతో పాటు పార్టీశ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త ఆరోగ్య పథకం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురాదలచిన ఉద్యోగ ఆరోగ్య పథకం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మూడ్ తిరుపతి నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరథ నాయక్,తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర కృష్ణకాత్ నాయక్ లు కోరారు. మంగళవారం మిర్యాలగూడలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనం నుండి 1.5శాతం బేసిక్ లో ఈహెచ్ఎస్ పేరుతో కోత విధించి ఆరోగ్య నిధికి జమ చేస్తామని పేర్కొనడం సరైనది కాదన్నారు. ఇప్పటికే ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనం నుండి మినహాయించి వారి జమ చేసిన జిపిఎఫ్, టీఎస్జిఎల్ఐ లో జమ చేసిన నిధులను ప్రభుత్వాలు వినియోగించుకొని సకాలంలో విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ హెచ్ ఎస్ కింద వైద్యం చేసేందుకు కార్పొరేట్ ఆస్పత్రులు అనుమతించడం లేదని ప్రభుత్వ నిధులు విడుదల పట్ల జాప్యం జరుగుతుందని కార్పొరేట్ ఆస్పత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇప్పటికే ప్రైవేటు ఆరోగ్య ఇన్సూరెన్స్ ఉన్నాయని ఉద్యోగుల బేసిక్ నుండి మినహాయించాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేయాలనుకుంటే కొంత నగదును ప్రతినెల వేతనంతో కలిపి ఇవ్వాలని కోరారు. ఉద్యోగులకు నష్టం కలిగించే ఆరోగ్య పథకం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగుల అభిప్రాయాన్ని గౌరవించాలని కోరారు. ఉద్యోగులందరూ ఆరోగ్య పథకాన్ని వ్యతిరేకిస్తున్నందున అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మండల విద్యాధికారి ధీరావత్ ధర్మానాయక్,ఉద్యోగ సంఘాల నాయకులు భాష నాయక్ మక్ల నాయక్, వెంకట్రాం నాయక్,సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పలిమెలలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 17, (నినాదం):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే పలిమెల మండలం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆలం సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు బండారి రవీందర్, కుమ్మరి సారయ్య, ఆదినారాయణ, మాంతయ్య, సమ్మయ్య, మడే సత్యనారాయణ, మోతే ప్రశాంత్, పాగే సంతోష్, తిరుపతి, నరేష్, రాకేష్ తోపాటు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత కెసిఆర్

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నలగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం):** తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి... కల్వకుంట చంద్రశేఖర రావు 72 వ జన్మదిన సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోఘనంగా వేడుకలు నిర్వహించారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కెసిఆర్ జన్మదినము అంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఒక పండుగని,అకుంఠిత దీక్షతో పోరాటం కొనసాగించి, ప్రాణాలకు సైతం వెరవక.. ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని,సాధించిన పోరాట యోధుడని, తెలుగు జాతి పిత అని.. కొనియాడారు. రాదే రాదనుకున్న తెలంగాణను తీసుకొచ్చి, వ్యవసాయ విద్యుత్, ఐటీ రంగాల్లో అభివృద్ధి సాధించడమే కాకుండా, యువతకు ఉద్యోగాల కల్పనలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి కొరకు,కాలేశ్వరం లాంటి ప్రాజెక్టులు, రైతుబంధు రుణమాఫీ, వృద్ధులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్ లాంటి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను.. అమలుపరచి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, చీరా పంకజ్ యాదవ్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి.. మాజీ ఆర్.ఓ మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, కంచనపల్లి రవీందర్ రావు, లొడంగి గోవర్ధన్ నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ నల్గొండ పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్ బక్క పిచ్చయ్య, మారగోని గణేష్ కార్పొరేటర్ లు గోపగోని స్వాతి రాజశేఖర్, పెరిక యాదయ్య దొడ్డి రమేష్, రత్నగిరి శ్రీనివాస్ కుందూరు ప్రవీణ్ రెడ్డి ... రావుల శ్రీనివాసరెడ్డి గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి బొజ్జ వెంకన్న గుండబోయిన జంగయ్య, బడుపుల శంకర్ వనపర్తి నాగేశ్వరరావు కందుల లక్ష్మయ్య, సింగం లక్ష్మి కొండ్ర స్వరూప మర్రి రేణుక కంచర్ల విజయ, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయన నాగర్జున, కంకణాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలి

## ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

## బోధనా పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్

## విద్యార్థుల ఆంగ్ల ప్రావీణ్యంపై సంతృప్తి



**కమలాపూర్ ఫిబ్రవరి 17 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు సృజనాత్మకంగా నూతన ఒరవడితో బోధించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. కమలాపూర్ మండలం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకొని, ముఖ గుర్తింపు విధానంలో హాజరు నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆరు, పదో తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి బోధన విధానంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.లెట్స్ ఎన్ రిచ్ ఇంగ్లీష్ పాఠ్యాంశ బోధనను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ఆంగ్ల ప్రావీణ్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు విద్యార్థులకు స్పష్టంగా అర్థమవుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో కూడా అన్ని తరగతులను పరిశీలించిన కలెక్టర్, ఐదో తరగతి విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించి వారి పఠన నైపుణ్యాలను పరీక్షించారు. పాఠశాల ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంటగది, మరుగుదొడ్ల నిర్మాణ స్థితిని పరిశీలించారు. అసంపూర్తిగా, నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటి వివరాలపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని డీఈఓను ఆదేశించారు.తరగతి గదులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థులను బయట కూర్చోబెట్టడం సరికాదని హెచ్చరించారు. పాఠశాల వాతావరణం,పరిసరాలు పరిశుభ్రంగా, సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై కూడా కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదాల సరైన ఉచ్చారణ, అర్థ వివరణతో పాటు ఆంగ్ల పదాలను తెలుగులో సరిగ్గా అనువదించి బోధించాలని తెలిపారు. విద్యార్థులు చదివింది అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి.గిరి రాజ్ గౌడ్, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఎంఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో "రేస్" విద్యార్థుల ప్రభంజనం!

## జాతీయస్థాయి టాపర్‌ను అభినందించిన చైర్మన్ బాణాల వసంత రెడ్డి




**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం):** జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో వరుసగా అద్భుతమైన ప్రతిభను కనబరిచి,. ఉత్తమ ర్యాంకులు సాధించారు. సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ (సెషన్-1) ఫలితాలలో అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో మెరుగైన స్కోరు సాధించారు. కళాశాలకు చెందిన ముక్కా చరణ్ సాయి గౌడ్ 99.56 పర్సంటేల్ సాధించాడు.ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత రెడ్డి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది మా సంస్థ నుండి గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ఎన్ఐటీ , ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో మరియు జేఈఈ అడ్వాన్స్ ప్రవేశాలకు అర్హత సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, ఒత్తిడి లేని వాతావరణంలో కాన్సెప్ట్ ఆధారిత బోధన అందించడం ద్వారా ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల కృషిని, అధ్యాపకుల అంకితభావాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐఐటీ స్థాయికి చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, సాంబశివరావు, సతీష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు కాపాడడం ప్రతిఒక్కరి బాధ్యత

## సర్పంచ్ హసీనాభాను



**మహాదేవపూర్ ఫిబ్రవరి 17.(నినాదం):** మొక్కలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకం ను ఆమె ప్రారంభించారు. వనమహోత్సవం 2026-27సంవత్సరంలో భాగంగా గ్రామ పంచాయితీలో నర్సరీలో చెట్ల పెంపకం కొర కు విత్తనాలు ఎరువులు కలిపి బ్యాగులల్లో నింపి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లను కాపాడ డం ప్రతిఒక్కరికి బాధ్యత అని పచ్చదనంతోనే వాతావరణం అనుకూలంగా ఉంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, వార్డు సభ్యులు గడ్డం స్వామి, పడాల రాజ మౌళి, మొహమ్మద్ బిన్ అలీ, కొండపల్లి రాములు. కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతిపిత జన్మదిన వేడుకలు

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ సీఎం కేసీఆర్

## మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 17(నినాదం):** తెలంగాణ జాతిపిత నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు,నెరవేర్చిన పోరాట యోధుడు పదేళ్ల పాలనలో 20 ఏళ్ల అభివృద్ధిని కనబరిచిన అపర భగీరథుడు, కనీవిని ఎరుగని రీతిలో హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా మార్చి ప్రపంచ ఖ్యాతిని పొందేలా చేసిన ఘనుడు.భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహబూబా బాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో నవీన్ రావు గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర జాతిపిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరిపెడ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మంద వెంకన్న హాస్పిటల్,రాజు హాస్పిటల్,రవి హాస్పిటల్, నాగరాజు హాస్పటల్లలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల కోరికను తీర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,తెలంగాణ రాష్ట్రాన్ని ధాన్యగార రాష్ట్రంగా మార్చిన నాయకుడి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకుల సమక్షంలో జరుపుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తేజవత్ రవీందర్ నాయక్,గుగులోత్ రాంబాబు నాయక్,గుగులోత్ వేంకన్నా నాయక్, జరుపుల కాలు నాయక్,బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు,సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జిల్లా ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 17 (నినాదం):** ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలని,జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న జిల్లా ఆసుపత్రి,మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,24 లక్షల రూ,లతో కంటి శస్త్ర చికిత్స విభాగంలో నూతనంగా కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పని తీరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.కంటి శస్త్ర చికిత్స లను అత్యాధునిక పద్ధతుల్లో విజయవంతంగా చేసేందుకు వినియోగించే ఈ ఫాకో యంత్రం పెద్దపల్లి జిల్లాలోనే ప్రథమంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని,అవసరమైన ప్రజలు దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శ్రీధర్,కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా.సబిహా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ లో లభించుచున్న యూరాలజీ సేవలు, లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు, హిస్టెరెక్టమీ,డెలివరీలు,స్కానింగ్ మరియు టిఫా స్కానింగ్,రూట్ కెనాల్ చికిత్స సేవలు,నవ జాతి శిశు కేంద్రం సేవలు,ఆర్థో సర్జరీ సేవలు, ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ సేవలు,2 డి.ఎ.కో సేవలు,డయాలసిస్ సేవలు,కంటి సంబంధిత ఫాకో సర్జరీ సేవలు,టి హబ్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



**మంచిర్యాల, ఫిబ్రవరి17 (నినాదం):** దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో రాణించాలని నస్పూర్ మండల విద్యాధికారి పద్మజ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేసిన విద్యార్థి ముజాకీర్ అండర్‌బి 17, పరుగు పందెం 50 మీటర్ల లో తృతీయ బహుమతి పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం

**ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ**



**కాగజ్ నగర్, ఫిబ్రవరి 17 నినాదం :** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే సాగు లాభసాటిగా మారుతుందని కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కాగజ్ నగర్ మండలం దుర్గానగర్ రైతు వేదికలో రైతుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. యూరియా యాప్ రిజిస్ట్రేషన్ యూరియా వినియోగంలో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన యూరియా యాప్ వినియోగంపై రైతులకు వివరించారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్' చేసుకోవాలని సూచించారు. యాసింగి పంట నమోదు ప్రస్తుత యాసింగి సీజన్‌కు సంబంధించి ప్రతి గుంట భూమిలో సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేయించుకోవాలని, దీనివల్ల భవిష్యత్తులో ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం సులభతరమవుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ సాగు ఖర్చులు తగ్గించుకోవడానికి, సమయాన్ని ఆదా చేయడానికి వ్యవసాయ యాంత్రీకరణ ప్రాముఖ్యతను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని రైతు సోదరులు తప్పకుండా వినియోగించుకొని లబ్ధి పొందాలి. సాగు విషయంలో రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే స్థానిక ఏఈఓ లేదా నన్ను ఏవో సంప్రదించవచ్చు రామకృష్ణ , వ్యవసాయ అధికారి. తెలిపారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ లు శ్రీనివాస్, దుర్గాభవానిపెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేసి, పథకాల పోస్టర్లను ప్రదర్శించారు

# రాజకీయ ఉత్కంఠకు తెర

**మున్సిపల్ చైర్ పర్సన్ గా బిరుదు రాధాకృష్ణ**

**వైస్ చైర్ పర్సన్ గా అంతటి పుష్పలత**

**అభివృద్ధి తమ ధ్యేయంగా కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారం**






**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17 (నినాదం):** సుల్తానాబాద్ మున్సిపాలిటీలో గత కొద్ది రోజులు గా కొనసాగుతున్న ఉత్కంఠకు మంగళవారం తె రపడింది. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిర్ణయం మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ గా బిరుదు సమతా కృష్ణ, వైస్ చైర్ పర్సన్ గా అంతటి పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గం కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం నిర్వహించడంతో పట్టణంలో కొత్త పాలనకు నాం ది పలికింది. మంగళవారం సుల్తానాబాద్ మున్సి పల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నూ తనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్స వం, చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కార్యక్రమానికి ప్రత్యేక సమావేశం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల ప్రత్యేక అధికారి జిల్లా పంచాయతీ అధి కారి వీర బుచ్చయ్య, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆరెపల్లి రాజయ్య, ఎలక్షన్ ట్రైనర్ నల్ల రాజేందర్ రెడ్డి, జిల్లా సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ హాజరై 15 మంది కౌ న్సిలర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించి, ధ్రువీకర ణ పత్రాలు అందజేశారు. తమ ఎన్నికకు సహక రించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్వరాష్ట్ర కలను సాకరం చేసిన మహోన్నత వ్యక్తి కేసిఆర్

**అంబరాన్నంటిన ఉద్యమ నేత బర్త్ డే వేడుకలు**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 17,(నినాదం):** స్వరాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. యైటింక్లయిన్ కాలనీలోని స్థానిక తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేసిఆర్ బర్త్ డే వేడుకలకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 15,16,20 డివిజన్ కార్పొరేటర్స్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్, మందల రమ కిషన్ రెడ్డి, తాళ్ల రాజయ్యలు ముఖ్య అతిధులుగా హాజరై పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ స్వరాష్ట్ర కలను నిజం చేసి, సాధించుకున్న తెలంగాణను యావత్ దేశానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన మహోన్నతమైన నాయకుడు కేసిఆర్ అన్నారు. రాష్ట్ర సాధనకు కృషి చేయడమే కాకుండా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత అని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా పథకాలతో ఆర్థిక భరోసా కల్పించారని, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని, పేదల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా ఇచ్చారని, ఆరోగ్య రంగంలో కేసీఆర్ కిట్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ మేడి సదయ్య, గూడెల్లి రాంచందర్, ఎరవెల్లి గోపాల్ రావు, దాసరి బాలరాజు, రవి, తాళ్ల మధు, ముక్కెర మొగిలి,తమ్మనవేన కుమార్,టీబీజీకేఎస్ నాయకులు బేతి చంద్రయ్య, దాసరి మల్లేష్, బీఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ పులి రాకేష్, కుమార్ నాయక్, ఎరవెల్లి శ్రీనివాస్ రావు, పాషా, శ్రవణ్, మరుపాక రాజయ్య, సుజాత, రోజాలతో పాటు వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సులో పోగొట్టుకున్న బంగారం 13 గ్రా..

# గొలుసు అప్పగించిన ఆర్టీసీ



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం):** నిర్మల్ డిపోకు చెందిన లహరి బస్సులో విజయవాడ లో బస్సెక్కి సికింద్రాబాద్ లో లాకెట్ బంగారు గొలుసు పోగొట్టుకొని దిగిపోయారు. నిర్మల్ డిపోకు బస్ చేరుకొగానే బస్సును తనికి చేయగ అందులో 13 గ్రాముల బంగారు చైన్ లభ్యమయింది. ప్రయాణికులకు ఫోన్ చేసి నిర్మల్ డిపోకు పిలిపించి డిపో మేనేజర్ కే పండరి ఆ బంగారు గొలుసు అప్పగించడం జరిగింది. నిజాయితీ తో బంగారు గొలుసు అప్పగించిన సర్వీస్ డ్రైవర్లు టి. రవీందర్, అర్షద్ లను డిపోమేనేజర్ పలువురు అభినందించారు.కార్యక్రమములో ఆఫీస్ సూపరిండెంట్ సంతోష్, డిపో క్యాషియర్ ఎన్. ఆర్.శేఖర్, విజలెన్స్ సెక్యూరిటీ అధికారి విజయ్ ఉన్నారు.

# పర్యాటక హాబ్‌గా నిర్మలను తీర్చి దిద్దుతాం

**మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్**

**నిర్మల్‌ను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతాం : మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్**



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి17 (నినాదం):** నిర్మల్ పట్టణ సమగ్ర అభివృద్ధియే తమ ధ్యేయమని, పట్టణాన్ని అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి స్పష్టం చేశారు. పట్టణ సుందరీకరణ పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రస్తుతం ఉన్న మినీ ట్యాంక్ బండ్లను సరికొత్త హంగులతో మరింతగా అభివృద్ధి చేసి, పర్యాటకులకు మరియు పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామని వారు హామీ ఇచ్చా రు. నిర్మల్ పట్టణ చారిత్రక నేపథ్యాన్ని చాటి చెప్పేలా పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువ స్తామని, ప్రతి ఒక్కరూ గర్వపడేలా పట్టణాన్ని సుందరంగా మారుస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రహదారులు మరియు మౌలిక వసతుల పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చూపెడతామని వారు పేర్కొన్నారు. దేశంలోనే నీటి ఎద్దడి లేని ఆదర్శ పట్టణంగా నిర్మల్‌ను అభివృద్ధి దిశగా నడిపిస్తామని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ వారికి అనుకూలమైన పరి పాలన అందిస్తామని వెల్లడించారు. ఎవరిపై ఎలాంటి ద్వేషభా వాలు లేకుండా అందరికీ సమానత్వంతో కూడిన, అవినీతి అక్రమాలు లేని పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్య మని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక విజయా నికి కారకులైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వారు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే మొదటి సారిగా భార్యాభర్తలు చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పద వులను అధిష్టించడం తమకు దక్కిన అరుదైన గౌరవమని, ఇది ప్రజలు తమ కుటుంబంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని వారు అన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తమ కుటుంబం పట్టణ అభివృద్ధిలో భాగస్వామిగా ఉందని, ఇప్పుడు కల్పించిన ఈ అవకాశం తమ బాధ్యతను మరింత పెంచిందని గుర్తు చేసు కున్నారు. తమ వారసత్వంగా వస్తున్న సేవా దృక్పథంతో నిర్మల్ పట్టణ ప్రతిష్టను జాతీయ స్థాయికి తీసుకెళ్తామని, నిర్మల్ పేరును చరిత్రలో నిలిచేలా సరికొత్త అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు సాగుతామని అప్పల కావ్య గణేష్ గణేష్ చక్రవర్తి పునరుద్ఘాటించారు. ముఖ్యంగా, పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలు నేరుగా అందేలా పర్యవేక్షిస్తామని వారు తెలిపారు. ప్రతి వీధిలో పారి శుధ్య నిర్వహణను మెరుగుపరచడం, హరిత హారం ద్వారా పట్టణాన్ని పచ్చదనంతో నింపడం మా ప్రాధాన్య తలలో భాగ మని వివరించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యా దుల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామని, సామాన్యుడికి కూడా మున్సిపల్ కార్యాలయంలో సముచిత గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు. కేవలం ప్రకటన లకే పరిమితం కాకుండా, రాబోయే ఐదేళ్లలో నిర్మల్‌ను ఒక స్మార్ట్ సిటీగా మార్చి చూపిస్తామని వారు ప్రజలకు భరోసా ఇచ్చారు

# ఎన్నికలు జరిగేవరకు నీనే అధ్యక్షుడిని

**అధ్యక్షుడు తొలగింపు**

**చెల్లదంటూ హైకోర్టు ఉత్తర్వులు**

**పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్**




**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 17(నినాదం):** ఎన్నికలు జరిగే వరకు పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నేను కొనసాగుతనని పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ,గత 25 సంవత్స రాలుగా న్యాయ వాది గా ప్రాక్టీస్ చేస్తూ,పెద్దపల్లి బార్ అసోసియేషన్ లో కొనసా గుతూ,పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గం లో 6 సార్లు కార్యదర్శిగా,3 సార్లు వరుసగా అధ్యక్షునిగా తెలంగాణ బార్ కౌన్సిల్ నిబంధనలకు లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యా న్నారు. అందులో భాగంగా 2025,2026 సం,రానికి గాను పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికై,విధులు నిర్వ హిస్తున్న క్రమంలో కొంతమంది వక్ర బుద్ధిగల సీనియర్ న్యాయ వాదుల ప్రోద్బలంతో నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేశార న్నారు.నాకు ఎలాంటి నోటీసు లేకుండా నా వివరణ కోరకుండా, తనకు ఎలాంటి అధికారం లేకున్నా, కార్య వర్గ సమావేశం ఏర్పా టు చేసి, ఆ సమావేశంలో,నేను పెద్దపల్లి నూతన కోర్టుల భవన సముదాయం రాఘవాపూర్ గ్రామ శివారులో కేటాయించిన సర్వే నం.1072 లోని ఎకరాల స్థలంలో నిర్మాణం చేయటాన్ని వ్యతిరేకిస్తూ చేసిన బార్ అసోసియేషన్ తీర్మాణానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నానని అసత్యపు ఆరోపణలు చేస్తూ, తెలంగాణ బార్ కౌన్సిల్ నిబంధనలకు వ్యతిరేకంగా నన్ను పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ సభ్యత్వం నుండి సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ, బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుండి తొలిగిస్తూ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడైన ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ ను అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు తీర్మానం చేసినారు. అట్టి సంఘటన పై నేను తెలంగాణ బార్ కౌన్సిల్ లో ఫిర్యాదు చేయగా, బార్ కౌన్సిల్ ఇరుపక్షాలను పిలిపించి ఇరుపక్షాల వాదనలను విని,నా పై చేసిన ఆరోపణల లో ఎలాంటి నిజం లేదని,ఆరోపణలకు ఎలాంటి సాక్షాదారాలు లేవని,నన్ను అధ్యక్ష పదవి నుండి తొలగిస్తూ చేసిన తీర్మాణాన్ని కొట్టివేస్తూ తెలంగాణ బార్ కౌన్సిల్ తీర్పు నివ్వడం జరిగింది.అట్టి తెలంగాణ బార్ కౌన్సిల్ తీర్పు పై భారత బార్ కౌన్సిల్ కు అప్పీలుకు వెళ్లగా,భారత బార్ కౌన్సిల్ తెలంగాణ బార్ కౌన్సిల్ తీర్పును తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగింది.అట్టి భారత బార్ కౌన్సిల్ తాత్కాలిక తీర్పు పై గౌరవ తెలంగాణ హై కోర్టులో సవాలు చేయగా, ఈ నెల 11 వ తేదీన గౌరవ తెలంగాణ హై కోర్టు బార్ కౌన్సిల్ తాత్కాలిక తీర్పును కొట్టి వేస్తూ నేను అధ్యకుడిగా కొనసాగే విధంగా తీర్పు నివ్వడం జరిగిందన్నారు.కావున ఇట్టి విషయాన్ని కక్షిదారులు,ప్రజలు, సంబదిత అధికారులు గమనించాల్సిందిగా కోరుతున్నాను. హై కోర్ట్ తీర్పు వచ్చిన తర్వాతైన నా విషయంలో అక్రమంగా వ్యవహరించిన వారు బుద్ధి గా ఉండాలని కోరుతున్నాను.లేని పక్షంలో వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటానని లకిడి భాస్కర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి అడ్వకేట్ బార్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ గౌరిశెట్టి సత్యనారాయణ,పుట్ట రవి,సీనియర్ న్యాయ వాది దోనేటి కిష్టయ్య, వంగల రవీందర్, కొండ్ర నారాయణ, బుర్ర వంశీకృష్ణ,ఠాకూర్ రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు ప్రోజేని మ్యాపింగ్ ప్రక్రియలు వేగం పెంచాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం):** ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టరేట్ లోని వీసీ హాలులో నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి బేర సత్యనారాయణ



**మంచిర్యాల, ఫిబ్రవరి 17(నినాదం):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీ ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ, మాజీ కౌన్సిలర్ బేర సత్యనారాయణ బిజెపి పార్టీ లోకి చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వేరబెల్లి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు గారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. బేర సత్యనారాయణ తో పాటు కూతురు మౌనిక తో పాటు 20 మంది బీ ఆర్ ఎస్ కార్యకర్తలు బిజెపి లోకి చేరారు.

## గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం

**ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేందర్**



**రామగుండం, ఫిబ్రవరి17 (నినాదం) :** గ్రామ ప్రజల సమస్యలను సమయానుసారం పరిష్కరించ డం నా ప్రధాన కథవ్యమని ముస్తాడ గ్రామ సర్పంచ్ సుంకర మహేందర్ అన్నారు. ముస్త్యాల గ్రామంలో రైతులు పంట పొలాలకు నీళ్లు రాక ఎదుర్కొంటున్న సమస్యను ఆర్ జీ.వన్ జి.ఎం లలిత్ కుమార్ ను కలిసి సమస్య చెప్పడంతో జి.ఎం వెంటనే స్పందించి పెద్ద మోటర్ ద్వారా నల్ల చెరువులోకి నీళ్లను మళ్ళించారు మున్సిపల్ గ్రామా రైతులు వారి సమస్య చెప్పడంతో వెంటనే స్పందించిన జీఎం కు అలాగే ముత్యాల గ్రామ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళ నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల అదనప కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం):** ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలాల వారిగా పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు మంజూరైన వారి మార్కౌట్ పూర్తి చేసి, పనులు ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. నిర్మాణాలు మందగించిన ప్రాంతాల్లో లబ్ధిదారులతో మాట్లాడుతూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మమత, కుమారస్వామి దంపతులకి సన్మానం



**రామగుండం ఫిబ్రవరి17 (నినాదం):** రామగుండం నగర రాజకీయ వేదికపై మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రజల మద్దతుతో 32 వ డివిజన్ కార్పొరేటర్‌గా విజయం సాధిం చిన తోట మమత తోట కుమారస్వామి దంపతులను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్టిపిసి లోని వారి నివాసంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా, పార్టీ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమం రాజకీయంగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి ధర్మమని పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శకత, ప్రజాసేవ అనే మూడు సూత్రాలతో ముందుకు సాగితేనే ప్రజల ఆశలు నెరవేరుతాయని సూచించారు. 32వ డివిజన్‌ను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, నాయకులు గాండ్ల ధర్మపురి, సిలివేరి అంజి కుమార్, కందుల పోచం తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, కార్పొరేటర్ తోట మమత ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసి, డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విజయానంతరం ప్రజలతో సన్నిహితంగా ఉండి, స్థానిక సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని కార్పొరేటర్ దంపతులు తెలిపారు.

## కరాటే గురువుకు గాయమైందిగాని గౌరవం తగ్గలేదు

**గురువుకు ధైర్యం చెప్పిన క్రీడా, జర్నలిస్టు వర్గాలు**

**కరాటే మొండయ్యకు పరామర్శ**



**రామగుండం ఫిబ్రవరి 17 (నినాదం) :** ప్రముఖ కరాటే శిక్షకుడు మొండయ్య ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుకు ఫ్రాక్చర్‌కు గురయ్యారు. వైద్యుల సూచన మేరకు ఆయన పూర్తి స్థాయిలో వి శ్రాంతి తీసుకుం టున్నారు. కొద్ది వారాలు కఠిన విశ్రాంతి అవసరమని కుటుంబ సభ్యు లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ కరాటే డో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్యాల రామస్వామి మంగళవారం మొండయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కరాటే రంగానికి మొండయ్య అందించిన సేవలను గుర్తుచే సుకుంటూ, మళ్లీ శిక్షణ మైదానంలో కనిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడారంగానికి అంకితభావం గత అనేక సంవత్సరాలుగా మొండయ్య కరాటే శిక్షణ ద్వారా అనేకమంది యువకులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తి వంటి విలువలను విద్యార్థుల్లో నాటుతూ ఆదర్శ గురువుగా నిలిచారు. జర్నలిస్టుల పరామర్శ ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (143) పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ విలాసాగరపు శ్రీనివాస్‌తో పాటు అడవి శ్రీరాంపూర్‌కు చెందిన మొగిలి, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. వారు కూడా మొండయ్యకు ధైర్యం చెప్పి, త్వరలోనే ఆరోగ్యవంతుడై మళ్లీ శిక్షణలో పాల్గొనాలని ఆకాంక్షించారు.'గురు' తిరిగి రావాలి,మొండయ్య త్వరగా కోలుకోవాలని కరాటే క్రీడాకారులు, శిష్యులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. కాలు విరిగినా ధైర్యం మాత్రం చెదరలేదని, మరింత ఉత్సాహంతో తిరిగి శిక్షణలోకి రావాలని అందరూ కోరుకుంటున్నారు. కరాటే గురువు మొండయ్య త్వరగా కోలుకుని మళ్లీ మైదానంలో కనిపించాలన్నదే అందరి ఆకాంక్ష.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి: మంత్రి దనసరి అనసూయ సీతక్క







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని,గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైన ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి, గోవింద రావుపేట మండలాల సర్పంచ్ లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ ,తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు. అనంతరం ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. గ్రామాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని, గ్రామ అభివృద్ధి పై పాలక మండలి ఆధ్వర్యం లో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం లో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు.సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీ లకు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలనే అంశాలపై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరిక లో ఉన్న వారిని గుర్తించడం,మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం గూర్చి,అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజులపాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి, ఆత్మ కమిటీ చైర్మన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రావి ఆకుపై కేసీఆర్ చిత్రం



తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామానికి చెందిన సున్నపు అశోక్ అనే చిత్రకారుడు రావి ఆకు పై కెసిఆర్ చిత్రం గీసి అన అభిమానాన్ని చాటుకున్నాడు.ఈసందర్భంగా అశోక్ ను పలువురు నాయకులు అభినందించారు.రాజకీయ పార్టీ లకతీతంగా ప్రజల మన్ననలు పొందిన అనేకమంది రాజకీయ నాయకుల చిత్రాలు గీయడం అశోక్ అలవాటు గా మార్చుకున్నాడు.

**- కొడంగల్, ఫిబ్రవరి 17(నినాదం)**

# ఆడపిల్ల పుట్టిందనే అక్కసా?

### గుడిబండలో అమానుష ఘటన

**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం):**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని గుడిబండ గ్రామ శివారులో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన ఆడ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు చెట్ల పొదల్లో పడేసి వెళ్లారు. శిశువు ఏడుపు శబ్దం విని అక్కడి రైతులు, గ్రామస్తులు పరిశీలించగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. వెంటనే కోదాడ పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని శిశువును సురక్షితంగా బయటకు తీశారు.ఆడపిల్ల పుట్టిందనే అక్కసుతో తల్లిదండ్రులే ఈ దారుణానికి పాల్పడి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు శిశువును తక్షణమే కోదాడ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పరిసర ప్రాంతాల్లో దర్యాప్తు చేపట్టి శిశువును వదిలేసిన వారిని గుర్తించే



పనిలో ఉన్నారు. గ్రామంలో ఈ సంఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఆడబిడ్డల పట్ల ఇంకా ఇలాంటి దురభిప్రాయాలు కొనసాగడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మహిళా శిశు సంక్షేమ శాఖకు అప్పగింత...**

సూపరింటెండెంట్ దశరథ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించారు. పాప పూర్తి ఆరోగ్యంతో ఉందని వైద్యులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతరం ఆ పసికందును సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు అప్పగించారు. పాప సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి

### పనులను సకాలంలో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 17(నినాదం):**



ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి.సి. హెచ్.ఓ,శ్రీధర్,సమగ్ర శిక్ష జిల్లా సమన్వయ కర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భళా సూక్ష్మ కళా... సుద్ధ ముక్క పై కేసీఆర్



కోదాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు వేగ్గలం నరేష్ చారి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంగళ వారం అంగుళం సుద్ధ ముక్కపై కేసీఆర్ ప్రతిమను చెక్కి తన కళాత్మకతను ప్రదర్శించారు. గతంలో బియ్యం, పప్పు, చింత గింజలపై సూక్ష్మ కళా ఖండాలను చెక్కి పలువురి ప్రశంసలు అందుకున్న చారి, ప్రభుత్వం ప్రోత్సహిస్తే సూక్ష్మ కళలో రాణించి కోదాడకు పేరు తెస్తానని పేర్కొన్నారు.

**- కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం)**



# స్టార్‌గా ఎదగడం మామూలు విషయం కాదు

### మృణాళ్ ఠాకూర్

NINADAM CINEMA

సినిమా ఇండస్ట్రీలో బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్‌గా ఎదగడం అంటే చిన్న విషయం కాదు. అందులోను ముఖ్యంగా హీరోయిన్ లకు.. ఎంత అందంగా ఉన్నప్పటికి స్టార్ డమ్ సంపాదించుకోవాలి అంటే తిప్పలు పడాల్సిందే. కొంత మందికి అదృష్టం బాగుండి అవకాశాలు వస్తాయి అందులో మృణాల్ ఠాకూర్ ఒకరు. తన అందం, అభినయంతో సౌత్ నార్త్ ప్రేక్షకులను మాయ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ, ప్రస్తుతం ఆమె నటించిన లేటెస్ట్ మూవీ 'దో దీవానే షెహర్ మే' విడుదల సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ తన కెరీర్ తొలినాళ్లలో పడ్డ కష్టాలను పంచుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచి పాత్రల కోసం దర్శకుల వెంట పడటంలో ఏమాత్రం తప్పులేదని మృణాల్ స్పష్టం చేశారు.. 'మనం ఒక పాత్ర కోసం ఎంత ఆకలితో ఉన్నామో తెలిస్తేనే దర్శకుల ఆలోచనా విధానం మారుతుంది' అని ఆమె అభిప్రాయపడ్డారు. తన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' అవకాశం కూడా అలానే వచ్చిందని ఆమె వెల్లడించారు. దర్శకుడు రవి ఉద్యావర్ తెరకెక్కించిన 'మామ్' సినిమా చూసి ఫిదా అయిపోయిన మృణాల్, నేరుగా ఆయన్ని కలిసి.. 'సర్, మనం సినిమా ఎపుడు చేస్తున్నాం' అని అడిగేశారట. ఆమెలోని ఆ ధైర్యమే నేడు ఈ భారీ ప్రాజెక్టులో అవకాశం తెచ్చిపెట్టింది. గతాన్ని గుర్తుచేసుకుంటూ.. 'మొదట్లో నాకు పని ఎలా అడగాలో కూడా తెలియదు. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్య ధర్ గారినే నేను మొదటి సారి అవకాశం అడిగాను. ఒక అవుట్ సైడర్‌గా నా ముఖం వాళ్లకు కనిపించేలా చేసుకోవడానికి 'సర్, నేను ఇక్కడే ఉన్నాను.. నన్ను ఒకసారి కాస్ట్ చేయండి' అని బతిమిలాడేదాన్ని' అంటూ మృణాల్ ఎమోషనల్ అయ్యారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి ఆమె నటించిన ఈ రొమాంటిక డ్రామా ఫిబ్రవరి 20న థియేటర్లలోకి రానుంది. అరేంజ్డ్ మ్యారేజ్ నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మృణాల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా: ప్రకాశ్ రాజ్

భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్సను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు.



# ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం

ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షుటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షుటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారని సమాచారం.





# ప్రేక్షకులు ఇచ్చిన విలువను కాపాడుకోవడమే ముఖ్యం: శివానీ

100 సినిమాలు చేసేయాలని లేదని, ప్రేక్షకులు ఇచ్చిన విలువను కాపాడుకోవడమే ముఖ్యమని అంటున్నారు కథానాయిక శివానీ నాగరం. అందుకే కథ, పాత్ర నచ్చితేనే సినిమాలు చేస్తున్నానని అన్నారు. గోపీ అచ్చర దర్శకత్వంలో సుహాస్, శివానీ జంటగా నటించిన చిత్రం 'హే బలవంత్'. బి.నరేంద్ర రెడ్డి నిర్మాత. బన్నీవాస్, వంశీ నందిపాటి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా శివానీ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "సుహాస్‌తో రెండో సినిమా. నా పాత్ర అమాయకత్వంతో కూడినదే అయినా ఆద్యంతం వినోదాన్ని పంచుతుంది. నరేష్, వెన్నెల కిశోర్ పాత్రలు కూడా ప్రేక్షకులను అలరిస్తాయి. ఇంటర్వెల్ బ్యాంగ్‌లో ఒక సర్‌ప్రైజ్ ఉంటుంది. బాగా ఎంజాయ్ చేస్తారు. చివరిలో తండ్రీ–కొడుకుల మధ్య వచ్చే సన్నివేశాలు భావోద్వేగ భరితంగా ఉంటాయి" "కూచిపూడి, సంగీతం నేర్చుకున్నా. సింగర్ టర్నింగ్ యాక్టర్‌ని. 'లిటిల్ హార్ట్స్' చిన్న హమ్మింగ్ ఉంటుంది. ఆరంభం సినిమాలో ఓ పాట పాడాను. అవకాశాలు వస్తే కచ్చితంగా పాడతాను. తెలుగు అమ్మాయినే అయినా సినిమాల్లోకి వెళ్తానంటే, ఇంట్లో వాళ్లు ఎంతో సహకారం అందించారు. వాళ్లు ఇచ్చిన అవకాశాన్ని మంచి సినిమాలతో నిలబెట్టుకున్నా. ఇంట్లో వాళ్లు కూడా చాలా సంతోషంగా ఉన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787